RNI NO. TELTEL/2022/83470
manasakshi.in
# మనసాక్షి
మీకోసం
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి


2 లో

## కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం

రేవంత్ రెడ్డితో పలువురు అభ్యర్థుల భేటీ
ఎమ్మెల్యేలను క్యాంపుకు తరలించే యోచన
కాంగ్రెస్ కోసం కష్టపడ్డవారికి రేవంత్ కృతజ్ఞతలు

## స్ట్రాంగ్‌రూమ్‌లకు చేరిన ఇవిఎంలు

మూడంచెల భద్రత కల్పన


2 లో

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక : 62 | శనివారం 02 డిసెంబర్ 2023 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in

# అడ్డగోలు నిర్ణయాలు తీసుకుంటే చర్యలు



ఫలితాల వేళ ఆదరాబాదరా నిర్ణయాలు వద్దు

అధికారులను హెచ్చరించిన సిఎల్పీ నేత భట్టి

3న ఫలితాల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

**హైదరాబాద్,:** అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల ఫలితాలు వచ్చే వేళ ఆదరాబాదరాగా అడ్డగోలు నిర్ణయాలు తీసుకుంటే బాధ్యులు అవుతారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హెచ్చరించారు. కొత్త ప్రభుత్వం వచ్చే వరకు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా చర్యలు తప్పవని అన్నారు.డిసెంబర్ 3 తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ సర్కార్ మారడం ఖాయమని...అధికారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ రెండు మూడు రోజుల్లో అడ్డగోలు వ్యవహారాలు చేయొద్దన్నారు. ఈ రెండు మూడు రోజుల్లో కాంట్రాక్టర్లకు వేలకోట్ల బిల్లులు చెల్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.రెవెన్యూ వ్యవస్థను అప్రమత్తంగా ఉండాలని.. ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు అధికారులు చేయొద్దని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర అధికార పార్టీ కుట్రలు చేసే ప్రమాదం ఉందన్నారు. ఓటమి భయంతో బీఆర్ఎస్ నేతలు ఏదైనా చేస్తారని భట్టి హెచ్చరించారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజలు నమ్మారని.. ఎన్నికల్లో ప్రజలు పెద్దఎత్తున కాంగ్రెస్ ను దీవించారని భట్టి విక్రమార్క చెప్పారు. ఎగ్జిట్ పోల్స్ లో కాంగ్రెస్ భారీ విజయం సాధిస్తుందని తేలిందన్నారు. ధరణితో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు భట్టి. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ బీఆర్ఎస్ నేతలు భూ దోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. ధరణిని అడ్డం పెట్టుకుని హైదరాబాద్ పరిధిలో వేలాది ఎకరాలు ఆక్రమించారని తెలిపారు. లక్ష కోట్ల విలువైన భూములను ప్రజలకు ప్రభుత్వానికి చెందకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఆరిపోయే దీపానికి అధికారులు సహకరించొద్దని కాంగ్రెస్ నేత మధుయాష్కి సూచించారు. ఇష్టానుసారంగా బిల్లులు చెల్లించొద్దని హెచ్చరించారు. కమీషన్ల కసమే కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి సహకరించిన అధికారులను వదలబోమన్నారు. ప్రగతి భవన్ నుంచి వందల కోట్లు తరలిస్తున్నారని ఆరోపించారు.

# హ్యాట్రిక్ కొడతాం..

ఎగ్జిట్‌పోల్స్‌పై ఆందోళన వద్దు
బీఆర్ఎస్ పార్టీ మళ్లీ విజయం సాధించబోతుంది
3న సంబురాలు చేసుకుందాం
ఎమ్మెల్యేలు, మంత్రులకు కేసీఆర్ భరోసా
అధికారంలోకి రావడంపై సీఎం కేసీఆర్ ధీమా



**హైదరాబాద్:** తెలంగాణలో మళ్లీ అధికారంలోకి రావడంపై సీఎం కేసీఆర్ ధీమాగా ఉన్నట్లు తెలుస్తోంది. హ్యాట్రిక్ కొడతామని ప్రస్తుత ఎమ్మెల్యేలు, మంత్రులకు ఆయన భరోసా ఇచ్చినట్లు సమాచారం. ఈ మేరకు నేడు తనను కలిసిన నేతలతో పోలింగ్ సరళి, గెలుపు అవకాశాలపై చర్చించిన గులాబీ దళపతి.. ఎగ్జిట్? పోల్స్ ఫలితాలను కొట్టిపారేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో పరేషాన్ కావొద్దని.. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ విజయం సాధించబోతుందని పార్టీ నేతలతో ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ప్రగతిభవన్?లో పలువురు నేతలు కేసీఆర్?ను కలిశారు. ఈ సందర్భంగా ఎగ్జిట్? పోల్స్? ఫలితాలపై సీఎం వారితో మాట్లాడారు. ఫలితాలపై జరుగుతున్న ప్రచారంతో ఆందోళన చెందవద్దని.. రాష్ట్రాన్ని పాలించబోయేది బీఆర్ఎస్? పార్టీయేనని చెప్పినట్లు సమాచారం. ఓపిక పడితే 3వ తేదీన సంబురాలు చేసుకుందామని పార్టీ నేతలతో వ్యాఖ్యానించినట్లు తెలిసింది.ఇదిలా ఉండగా.. ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ ఇప్పటికే అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 2018లోనూ ఎగ్జిట్ పోల్స్?లో ఒక్క సంస్థ మాత్రమే టీఆర్?ఎస్? (ప్రస్తుత బీఆర్?ఎస్) గెలుస్తుందని? సరిగా చెప్పిందని.. టీఆర్ఎస్(బీఆర్ఎస్) ఓడిపోతుందని చాలా సంస్థలు చెప్పాయని గుర్తు చేశారు. అప్పుడు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు అన్నీ తప్పాయన్న ఆయన.. అప్పుడు ఫలితాలు ఎలా వచ్చాయో.. ఈసారి కూడా అలాంటి ఫలితాలే వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ తమకు వ్యతిరేకంగా ఉండటం ఇదే తొలిసారి కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈసారి 80కి పైగా స్థానాలు వస్తాయని అనుకున్నామని.. కానీ 70 వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌కు అంత శాస్త్రీయ ఉందని అనుకోవట్లేదని చెప్పారు. పోలింగ్ జరుగుతుండగానే ఎగ్జిట్ పోల్స్ సర్వే జరుగుతుందని వెల్లడించారు. ఎగ్జిట్ పోల్స్ చూసి కార్యకర్తలు ఆందోళన చెందవద్దని మంత్రి కేటీఆర్ సూచించారు. అదేవిధంగా కేటీఆర్ విజయంపై ధీమాను పునరుద్ఘాటిస్తూ ఇవాళ మరో ట్వీట్ చేశారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఎక్కువ చేసి చూపించినా.. వాస్తవ ఫలితాలు తమకే శుభవార్త చెబుతాయని కేటీఆర్ పేర్కొన్నారు. చాలా కాలం తర్వాత ప్రశాంతంగా నిద్రపోయినట్లు కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎగ్జిట్ పోల్స్‌పై కేటీఆర్ సీరియస్ – 100 శాతం అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాగా.. తెలంగాణ శాసనసభకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసిన సంగతి తెలిసిందే. ఇక మిగిలింది ఓట్ల లెక్కింపు మాత్రమే. ఓట్ల లెక్కింపునకు సమయం ఉండడంతో.. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రాబోతుంది..? ప్రజలు ఎవరికి పట్టం కట్టబోతున్నారు..? సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతు న్నారా..? వంటి ప్రశ్నలకు సమాధానాలు రాబట్టేందుకు ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ప్రజల్లో ఎవరి అంచనాలు వారికి ఉన్నాయి. ఇక ఎగ్జిట్ పోల్స్‌పై కూడా జనాలు దృష్టి సారించారు. పలు సర్వే సంస్థలు వివిధ రకాలుగా ఎగ్జిట్ పోల్స్‌ను వెల్లడించాయి. అధికార బీఆర్ఎస్ పార్టీనే హ్యాట్రిక్ కొట్టబోతుందని కొన్ని సర్వే సంస్థలు వెల్లడిస్తే, కాంగ్రెస్‌దే అధికారమని మరికొన్ని సంస్థలు వెల్లడించాయి. నిన్నటి నుంచి ఎగ్జిట్ పోల్స్ విషయంలో ప్రజలు ఊగిసలాటలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా మరో సర్వే సంస్థ బీఆర్ఎస్‌దే మళ్లీ అధికారమని తేల్చేసింది.


2 లో

## సాగర్ డ్యామ్ వద్ద సడలని ఉద్రిక్తత

ఇరు ప్రాంత పోలీసులు పహారా

పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు

## 4న తెలంగాణ కేబినెట్ భేటీ

ప్రకటన విడుదల చేసిన సిఎంవో

ఫలితాల విడుదల తరవాత కేబినేట్‌పై అనుమానాలు

కేబర్‌లో వివ్వాసం నింపడానికే అన్న ప్రచారం


2 లో

## అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

8గంటలకు తొలుత పోస్టల్ బ్యాలెట్ల కౌంటింగ్

ఆ తరవాత ఇవిఎంల కౌంటింగ్ ప్రారంభం

స్ట్రాంగ్ రూంల వద్ద సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు

40 కంపెనీల కేంద్ర బలగాలతో భారీ భద్రత

ఆయా ప్రాంతాల వద్ద 144 సెక్షన్ అమలు

గత ఎన్నికలతో పోలిస్తే 3శాతం తగ్గిన పోలింగ్

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ వెల్లడి


2 లో

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

విజయం తమదే అన్న భరోసాలో కెసిఆర్

ఎగ్జిట్ పోల్స్‌తో కాంగ్రెస్‌లో ధీమా

3 వరకు అన్ని పార్టీల్లోనూ టెన్షన్

**హైదరాబాద్:** ఓ వైపు బిఆర్ఎస్‌లో అధికారం తమదే అన్న ధీమా..మరోవపై ఎగ్జిట్ పోల్స్‌తో కాంగ్రెస్‌లో అధికారం తమదే అన్న భావన బలపడిన నేపథ్యంలో 3న ఎవరి భవితవ్యం ఏంటన్నది బయటపడనుంది. అయితే కాంగ్రెస్ మాత్రం అధికారంలోకి రావడం ఖాయమన్న రీతిలో ఏర్పాట్లు చేసుకుంటోంది. సిఎం కెసిఆర్ మాత్రం ఎక్కడా తగ్గడం లేదు. 4న కేబినేట్ భేటీకి ఆదేశించారు. విజయం మనదే అని పార్టీ శ్రేణులుకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ కూడా ఇదే ధీమాతో ఉంది. 3 వరకు అన్ని పార్టీలకు టెన్షన్ తప్పేలా లేదు. ఎవరు విజేతలో..ఎవరు పరాజితులో అన్న ఫలితం కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఒక వైపు.. ఎగ్జిట్ పోల్స్.. మరోవైపు రూరల్ ప్రాంతాల్లో నమోదైన ఓటింగ్ శాతాన్ని బట్టి ఈసారి అధికారం తమదేనని కాంగ్రెస్ భావిస్తోంది. మరీ ఎవరు రాజు.. ఎవరు రాణినో తెలియాలంటే డిసెంబర్ 3 వరకు ఆగాల్సి ఉంది. ప్రజల నాడీ ఎటువైపు ఉందో.. కౌంటింగ్ ప్రారంభమైన 2, 3 గంటలకు తేలనుంది. ఎగ్జిట్ పోల్స్ నిజమవుతాయా లేకుంటే అట్టర్ ఫ్లాప్ అవుతాయా అన్నది మరికొన్ని గంటల్లోనే క్లియర్ కట్‌గా తెలిసిపోనుంది.మరోవైపు తెలంగాణలో ఓటర్ల తీర్పుపై తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగోళ్లు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగినా.. ఈసారి మాత్రం తెలంగాణలో ఎవరు గెలుస్తారన్న చర్చ నడుస్తోంది. వాస్తవానికి తెలంగాణలో కంటే పొరుగు రాష్ట్రాల్లోనే ఎక్కువ ఆసక్తి నెలకొంది. పెద్ద ఎత్తున బెట్టింగ్‌లు కూడా కాస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇక గెలుపుపై ఎవరి అంచనాలు వాళ్లకు





ఉన్నాయి. పోలింగ్ ముగిసిన అనంతరం వెలువడిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అంచనాలు తారుమారు కావడంతో ఒక విధమైన ఆందోళన మొదలైంది. పైకి గాంభీర్యంగా మేమే అధికారంలోకి వస్తామని చెప్పుకుంటున్నా.. లోలోపల మాత్రం తెలియని టెన్షన్ ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక దాదాపుగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలన్నీ కాంగ్రెస్ వైపే మొగ్గు చూపాయి. ఈసారి హస్తం హవా బాగా ప్రభావం చూపినట్లుగా కనిపిస్తోంది. అర్బన్ ఏరియాలో ఎలాగున్నా... రూరల్ ఏరియాలో మాత్రం చాలా బిగ్ ఛేంజ్ కనిపించినట్లుగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను బట్టి అర్థమవుతోంది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ గాలి బాగా వీచినట్లుగా తేటతెల్లమవుతోంది. ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేయొచ్చని అంచనాలు వేస్తున్నారు. అంతేకాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా చెయ్యి పార్టీకి ఊహించని విజయం దక్కొచ్చని సర్వేలు చెప్పుకొస్తున్నాయి. అలాగే మిగిలిన జిల్లాల్లో కూడా ఈసారి ఓ మోస్తరు నుంచి అధిక శాతం సీట్ల గెలుపొందుతామని కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా సింగరేణి ప్రాంత ఓటర్లతో పాటు

నిరుద్యోగులు, కొత్త ఓటర్లు తమ వైపే ఉన్నారని అంచనాకు వస్తోంది. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి ప్రాంతంలోని నియోజకవర్గాల్లో ఎక్కువ స్థానాలు తమ ఖాతాలోనే పడతాయని కాంగ్రెస్ ధీమాగా ఉంది. అంతేకాకుండా హైదరాబాద్ శివార్లలో కూడా కాంగ్రెస్‌కే భారీగా పోలింగ్ నమోదైందని అంచనా వేస్తోంది. తెలంగాణ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన పోలింగ్ పక్రియ ముగిసింది. ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. గెలుపు కోసం ప్రధాన పార్టీలన్నీ అహర్నిశలు శ్రమించాయి. ఈసారి 70కు పైగా ఓటింగ్ శాతం నమోదైంది. అర్బన్ ఏరియాలో ఓటర్లు బద్ధకించినా.. రూరల్‌లో మాత్రం పోలింగ్ కేంద్రాలు జాతరను తలపించాయి. గ్రామీణ వాసులు చైతన్యం పొంది ఓటు వేశారు. ఇక చిన్నపాటి ఘర్షణలు తప్పా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. పోలీసులు, అధికారులంతా ఊపిరిపీల్చుకున్నారు.

# కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం

**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయబో తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనాల ప్రకటించినందున టీ కాంగ్రెస్‌లో ఉత్సాహం వ్యక్తం అవుతోంది. ఇదే సమయంలో ఫలితాల అనంతరం గెలిచిన ఎమ్మెల్యేలను క్యాంపునకు తరలించాలనే ఆలోచనతో పార్టీ పెద్దలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ తరఫున ఎన్నికల్లో పోటీ చేసిన పలువురు అభ్యర్థులు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎ.చంద్రశేఖర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, బండి రమేష్‌తో పాటు మరికొంత మంది అభ్యర్థులు శుక్రవారం హైదరాబాద్‌లోని రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి కలిశారు. తమ నియోజకవర్గాల్లో ఓటింగ్ సరళిని రేవంత్ రెడ్డికి వివరించారు.ఈ విషయం కూడా ఈ భేటీలో నేతల మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. చాలా చోట్ల రాత్రి వరకు పోలింగ్ జరిగిన నేపథ్యంలో ఆ స్థానాల్లో పోలింగ్ సరళిపై పార్టీ నేతలు ఆరా తీస్తున్నారు. పోలింగ్ శాతం గెలుపు ఓటములపై ఎలా ఉండబోతున్నదనేది విశ్లేషించుకుంటున్నారు. పోలింగ్ తక్కువ జరిగిన స్థానాలపై ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఆరా తీసున్నారు. పోలింగ్ ఎందుకు తగ్గిందనే దానిపై విశ్లేషిస్తున్నారు. పోలింగ్ శాతం గెలుపు ఓటములపై ఎలా ఉంటుందనేది చర్చిస్తున్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం శ్రమించిన, సహకరించిన నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు అంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా తెలిపారు. గడచిన పదేళ్లుగా అడుగడుగునా అణిచివేతలు, దాడులు, కేసులకు వెరవకుండా కాంగ్రెస్ చేసిన పోరాటంలో మీరంతా ప్రజల పక్షాన నిటారుగా, నికర్సుగా నిలబడ్డారు.. అని పేర్కొన్నారు. మీ కష్టం, మీ శ్రమ వృథా కాలేదు.. తెలంగాణలో ప్రజాస్వామ్య పునరుద్ధరణలో మీ అందరి పాత్ర మరువలేనిది.. అంటూ అందరికీ అభినందనలు తెలిపారు. దౌర్జన్యం, దోపిడిపై తిరుగుబాటే ఈ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నిక అని టీజేఎస్ చీఫ్, ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. ఎగ్జిట్ పోల్స్ చూపినట్టు డిసెంబర్ 3న ఈ అధికార పార్టీని ఖచ్చితంగా సాగనంపుతారని చెప్పారు. ఇలాంటి సందర్భాలు చాలా అరుదుగా వస్తాయని, కావున ఇదొక అద్భుతమైన ప్రజా చైతన్యమని ఉద్ఘాటించారు. మార్పును కోరి ఈ సారి రెండు సార్లు పట్టం కట్టిన ప్రభుత్వాన్ని దించాలని నిర్ణయించుకున్నారని కోదండరామ్ అన్నారు. ఈ అరుదైన సందర్భాన్ని చూడడం కూడా ఓ అదృష్టంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు.

## స్ట్రాంగ్‌రూమ్‌లకు చేరిన ఇవిఎంలు
## మూడంచెల భద్రల కల్పన

**హైదరాబాద్,:** తెలంగాణలో పోలింగ్ ప్రక్రియ పూర్తైంది. ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని ఈవీఎంల్లో నిక్షిప్తం చేశారు. ఇవిఎలను సురక్షితంగా స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చారు. అక్కడ మూడంచెల భద్రత కల్పించారు. డిసెంబర్ 3న ఆదివారం ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ తర్వాత ఈవీఎంల కౌంటింగ్ చేపట్టనున్నారు. ఈ క్రమంలో కౌంటింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రాల్లో కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లోని పలు విద్యా సంస్థలు, కార్యాలయాల్లో లెక్కింపు కేంద్రాలు సిద్ధం చేస్తున్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశారు. ఈవీఎంలు భద్రపరిచిన గదుల వద్దకు ఎవరినీ అనుమతించడం లేదు. ఆయా ప్రాంతాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంది. ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యే వరకు ఆయా గదుల వద్ద ఆంక్షలు విధిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో గుంపులుగా తిరిగితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## 4న తెలంగాణ కేబినేట్ భేటీ

**హైదరాబాద్:** ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీఎం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనున్నది. ఈ మేరకు తెలంగాణ సీఎంవో ప్రకటన జారీ చేసింది. తెలంగాణ మూడో శాసనసభకు నవంబర్ 30న ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఓట్ల లెక్కింపు డిసెంబర్ 3వ తేదీన జరగనుంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. డిసెంబర్ 3న భవితవ్యం తేలనుంది. అయితే ఫలితాలు రాకముందే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. డిసెంబర్ 4న డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం నిర్వహించాలని కేసీఆర్ తలపెట్టారు. ఈ మేరకు తెలంగాణ సీఎంవో కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే ఫలితాలు వెల్లడి కాకముందే కేసీఆర్ కేబినెట్ భేటీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయంపై అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గెలుస్తామని విశ్వాసమా.. లేదా ఓడిపోతామని అపనమ్మకంతో ఆయన ఈ మీటింగ్ పెడుతున్నారా అంటూ రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అసలు కేబినెట్‌లో ఉన్న మంత్రులు ఈ ఎన్నికల్లో గెలుస్తారా అని ఒకవైపు బీఆర్ఎస్ శ్రేణులు టెన్షన్ పడుతుంటే కేసీఆర్ కేబినెట్ మీటింగ్ ఎలా పెడతారని పలువురు నోరెళ్లబెడుతున్నారు. అటు పోలింగ్ ముగిసిన వెంటనే వచ్చిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో ఎక్కువ శాతం బీఆర్ఎస్‌కు ప్రతికూలంగా ఉండటంతో ఆ పార్టీ శ్రేణులు కలవరపడుతున్నాయి. అయినా బీఆర్ఎస్ నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలకు భిన్నంగా అసలు ఫలితాలు ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. హంగ్ వస్తే మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా బీఆర్ఎస్ నేతల్లో కనిపిస్తోంది. మరోవైపు ప్రగతి భవన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నేతలతో సీఎం కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మనమే మరోసారి రాష్ట్రానికి సుపరిపాలన అందించబోతున్నామని కేసీఆర్ అన్నారు. ఎందుకు పరేషాన్ అవుతున్నారని.. రెండు రోజులు నిమ్మలంగా ఉండాలని కేసీఆర్ తమ పార్టీ సీనియర్ నేతలకు

సూచించారు. 3వ తేదీన అందరం కలిసి సంబరాలు చేసుకుందామని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా తాము హ్యాట్రిక్ కొట్టబోతున్నామని పార్టీ శ్రేణులకు సమాచారం ఇస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ బుల్‌షిట్ అని.. గతంలోనూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పు అయ్యాయని.. తమకు ఎగ్జిట్ పోల్స్‌తో పనిలేదని.. ఎగ్జాట్ పోల్స్ తమకు అనుకూలంగా వస్తాయని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

**హైదరాబాద్ :**తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ చెప్పారు. ఎక్కడా రీపోలింగ్ అవకాశాలు లేవన్నారు. 3న జరగబోయే ఓట్ల లెక్కింపు పక్రియ కోసం జిల్లా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశామని వికాస్ రాజ్ వెల్లడించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత కొసాగుతోందన్నారు. మొత్తం 49 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని వివరించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను తొలుత లెక్కిస్తారని, ఉదయం 8:30 గంటల నుంచి ఈవీఎంల్లో ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందని చెప్పారు. గురువారం జరిగిన పోలింగ్‌కు సంబంధించిన వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధాకారి వికాస్‌రాజ్ హైదరాబాద్‌లో మీడియా సమావేశం లో వెల్లడించారు.ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్‌కు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. స్ట్రాంగ్ రూంల వద్ద సీసీ టీవీ కెమెరాలతో పాటు భారీ భద్రత కల్పించినట్లు సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. ఆయా ప్రాంతాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని, ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యే వరకూ ఆయా గదుల వద్ద ఆంక్షలు విధించినట్లు చెప్పారు. 40 కంపెనీల కేంద్ర బలగాలు భద్రత విధుల్లో ఉన్నట్లు వివరించారు. లెక్కింపు కేంద్రాల్లో 1,766 లెక్కింపు టేబుళు, 131 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌పై మైక్రో అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఉంటారని చెప్పారు. ప్రలోభాలు, ఉల్లంఘనలకు సంబంధించి గతం కంటే ఈసారి ఎక్కువ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. 2018లో 2,400 కేసులు ఉంటే.. ఇప్పుడు 13,000 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. కొందరు మంత్రులపై కూడా పోలీసులు కేసులు నమోదు చేసినట్లు వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్రంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు ఓట్లు ఎక్కవగా నమోదయ్యాయని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 70.74 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. 2018 ఎన్నికలతో పోలిస్తే 2023లో పోలింగ్ 3 శాతం తగ్గిందని చెప్పారు. 2018లో 73.37 శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు. రాష్ట్రంలో డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని, అందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం మొత్తం 49 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చిందని అన్నారు. ఈ ఎన్నికల్లో లక్షా 80 వేల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. ఓట్ ఫ్రమ్ హోమ్ మంచి ఫలితాలను ఇచ్చిందని, 80 ఏండ్లు పైబడిన వారికి ఓట్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పించామని అన్నారు. ఎన్నికల కోసం 2 లక్షల కంటే ఎక్కువ మంది సిబ్బంది కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో రీపోలింగ్‌కు అవకాశం లేదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 90.03 శాతం, హైదరాబాద్‌లో అత్యల్పంగా 46.56 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. ఇక నియోజక వర్గాల వారీగా చూస్తే మునుగోడులో అత్యధికంగా

91.5 శాతం, యాకుత్‌పురాలో 39.6 శాతం పోలింగ్ నమోదైందని వికాస్ రాజ్ వెల్లడించారు. చాలా చోట్ల రాత్రి 9.30 వరకు పోలింగ్ జరిగిందని తెలిపారు. ఈసారి ఓటర్లలో 18, 19 ఏండ్ల వయసున్న వారు 3.06 శాతం ఉన్నారన్నారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. రాష్ట్రంలోని 79 నియోజకవర్గాల్లో 75 శాతానికి పైగా పోలింగ్ జరిగింది. ఓట్ ఫ్రం హోం మంచి ఫలితాన్ని ఇచ్చింది. తెలంగాణలో ఎక్కడా రీపోలింగ్ కు అవకాశమే లేదు.' అని సీఈవో వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో 1.80 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కున్నారని, 80 ఏళ్లు పైబడిన వారికి ఓట్ ఫ్రం హోం అవకాశం ఇచ్చామని వివరించారు. ఎన్నికల కోసం 2 లక్షల కంటే ఎక్కువ మంది సిబ్బంది కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. 18 – 19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న ఓటర్లు 3.06 శాతం ఉన్నట్లు పేర్కొన్నారు. థర్డ్ జెండర్స్ కూడా ఎక్కువ సంఖ్యలో ఓటు వేశారని చెప్పారు. 27,094 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, 7,591 కేంద్రాల వెలుపల సీసీ టీవీ సదుపాయం కల్పించినట్లు వివరించారు.

## మా హక్కులను మాత్రమే కాపాడుకున్నాం

**అమరావతి:** నాగార్జునసాగర్ వద్ద గురువారం మేం చేసిన చర్య న్యాయమైనదని, ధర్మమైనది, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునేదని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సమర్థించుకున్నారు. ఇందులో తామేమీ తప్పు చేయలేదన్నారు. నాగార్జున సాగర్ వివాదంపై మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. తాము తెలంగాణ భూభాగంలోకి వెళ్లలేదని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడాడుతూ..రాష్ట్ర విభజన సమయంలో సాగర్ గేట్లను సమంగా పంచారు. ఏపీ గేట్లను కూడా తెలంగాణ అధికారులే ఆపరేట్ చేస్తున్నారు. కుడి కాల్వ నిర్వహణ తెలంగాణ చేతుల్లోకి ఎందుకు వెళ్లిందో ఆలోచించాలి. ఏపీ భూభాగంలోనూ తెలంగాణ పోలీసుల చెక్‌పోస్టులు ఉన్నాయి. మేం తెలంగాణ వారి గేట్లు ఆపరేట్ చేయలేదు. తాగునీటి కోసం కూడా తెలంగాణ అనుమతి తీసుకోవాలా? 2వేల క్యూసెక్కులు తాగునీటి కోసం విడుదల చేశాం.తెలంగాణలో మా పార్టీ లేదు. అక్కడ ఏ పార్టీనీ గెలిపించాల్సిన అవసరం మాకు లేదు. మా నీటిని విడుదల చేసుకునే స్వేచ్ఛ మాకు కావాలి. శ్రీశైలం ఎడమ విద్యుత్ కేంద్రాన్ని తెలంగాణ వాడుకుంటోంది. పరిమితికి మించి విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. ఏపీ హక్కులను సాధించుకునే ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పటికీ తెలంగాణ దయాదాక్షిణ్యాలపైనే మేం ఉన్నాం. తెలంగాణ వాటా మేం అడగం.. మా వాటా వదులుకోం. ఇకపై ఏపీ వాటా వినియోగంపై మేమే నిర్ణయం తీసుకుంటాం అని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ప్రభుత్వ చర్య సరైనదేనని, తమ ప్రభుత్వం ఏ తప్పూ చేయలేదని స్పష్టం చేశారు. ఏపీ పోలీసులు చేసింది దండయాత్ర అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తమకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దేందుకు యత్నిస్తే అది దండయాత్ర ఎలా అవుతుందని ప్రశ్నించారు. తమకు రావాల్సిన నీటిని రైతుల పంటల కోసం విడుదల చేస్తే తప్పేంటని నిలదీశారు. 'తెలంగాణలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వంతో సత్సంబం ధాలు ఉంటాయి. తెలంగాణలో మా పార్టీ లేదు. మేము పోటీ చేయడం లేదు. అలాంటప్పుడు ఎవరినీ ఓడించాల్సిన అవసరం మాకు లేదు. మా వాటాకు మించి మేము ఒక్క నీటి బొట్టునూ వాడుకోం.' అని అంబటి స్పష్టం చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 13వ నెంబర్ గేట్ వరకూ భౌగోళికంగా ఏపీకే చెందుతాయని, వాటినే తాము స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి అంబటి ప్రకటించారు. సమయానుగుణంగా వ్యూహాత్మక నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని, ఏపీ ప్రభుత్వ హక్కుల్ని కాపాడుకునేందుకే తమ నీటిని తాము వదులుకున్నట్లు చెప్పారు. 2015 ఫిబ్రవరి 12న 7 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు యత్నిస్తే తెలంగాణ ప్రభుత్వం అడ్డుకుందని, ఆ రోజు చంద్రబాబు అసమర్థత వల్లే సాగర్ భూ భాగాన్ని వదులుకున్నారని ఆరోపించారు. విభజన చట్టంలో కృష్ణా నదిని కూడా విభజించారని, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నాయని, విడిపోయిన తర్వాత కూడా ఉమ్మడిగానే ఉన్నందున కెఆర్ఎంబిని ఏర్పాటు చేశారన్నారు. కెఆర్ఎంబి తాము నిర్వహిస్తామని కేంద్రం చెప్పినా తెలంగాణ అంగీకరించలేదని అంబటి వివరించారు. సాగర్ జలాల విషయంలో ఏపీ హక్కులకు భంగం కలిగేలా తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టు మొత్తాన్ని స్వాధీనం చేసుకుని

నిర్వహించడం వల్ల ఏపీ ప్రయోజనాలకు విఘాతం కలుగుతోందని అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన చట్టం ప్రకారం ప్రాజెక్టు 26 గేట్లలో 13 గేట్ల బాధ్యత ఏపీకి ఉందని వివరించారు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వ అసమర్థత వల్లే రైట్ కెనాల్ నిర్వహణ తెలంగాణ చేతుల్లోకి వెళ్లిందని విమర్శించారు. తెలంగాణ చెక్ పోస్టులు ఆంధ్రాలో ఎందుకున్నాయని ప్రశ్నించారు. చట్టంలో సమాన హక్కులు వచ్చిన ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వ పెత్తనం ఏంటని నిలదీశారు. సాగర్ విషయంలో ఏపీ పోలీసుల తీరును మంత్రి సమర్థించారు. వారు తమ భూభాగంలో ఉన్నారే తప్ప, తెలంగాణలోకి వెళ్లి స్వాధీనం చేసుకోలేదని స్పష్టం చేశారు. ఆంధ్రా భూభాగంలో ఆంధ్రా పోలీసులు వెళ్లడం తప్పెలా అవుతుందని, ఏపీ పోలీసులపై తెలంగాణ పోలీసులు నమోదు చేసిన కేసులు చెల్లవన్నారు. 'మేము వారితో ఘర్షణ పడలేదు. మా హక్కు సాధించుకున్నాం. ఈ విషయాన్ని తెలుగు ప్రజలందరూ గమనించాలి.' అని అంబటి పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో ఏపీకి 66 శాతం ఏపీకి, తెలంగాణకు 34 శాతం దక్కుతాయని, ఆంధ్రా వాటాకు మించి ఒక్క బొట్టునూ వాడుకోమని తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలంలో ఎడమగట్టున ఉన్న విద్యుత్ కేంద్రాలను పూర్తి స్వేచ్ఛగా వాడుకుంటోందని అంబటి అన్నారు. తమ భూభాగంలో తమ కాల్వల గేట్లను తెరిపించుకోడానికి ఎవరి అనుమతి అవసరం లేదని స్పష్టం చేశారు. కృష్ణా బోర్డు సభ్యులకు కూడా తమ వాదనలు వినిపిస్తామని, ఇంతటి వివాదం జరగడానికి చంద్రబాబే కారణమని మండిపడ్డారు.

## సాగర్ డ్యామ్ వద్ద సడలని ఉద్రిక్తత
### ఇరు ప్రాంత పోలీసలు పహారా
### పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు

**గుంటూరు/నల్లగొండ:** నాగార్జున సాగర్ డ్యామ్ దగ్గర రెండోరోజు ఉద్రిక్తత కొనసాగుతోంది. ముళ్లకంచెల మధ్య సాగర్ డ్యాంపై రెండు తెలుగురాష్ట్రాల పోలీసుల పహారా కొనసాగుతోంది. సాగర్ ప్రాజెక్ట్ పై ఏపీ వైపు, తెలంగాణ వైపు భారీగా పోలీసులు మోహరించారు. గురువారం మధ్యాహ్నం దౌర్జన్యంగా కుడి కాల్వకు ఏపీ అదికారులు నీటిని విడుదల చేసుకున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దగ్గర పరిస్థితులపై తెలంగాణ,ఏపీ ప్రభుత్వాలు అరా తీస్తున్నాయి. ఏపీ పోలీసుల దాడిలో గాయపడ్డ కానిస్టేబుల్స్, ధ్వంసం చేసిన సీసీ కెమెరాలు అక్కడి పరిస్థితులను సిఎంవో అధికారి స్మితా సబర్వాల్ పర్యవేక్షిస్తున్నారు. కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ నిబంధనలు ఏపీ ప్రభుత్వం పాటించడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే సుమారు 4వేల క్యూసెక్కుల నీటిని ఏపీ విడుదల చేసుకుంది. ప్రస్తుతం సాగర్‌లో 522 అడుగుల నీటిమట్టం ఉండగా.. మరో 12 అడుగులకు చేరితే డెడ్ స్టోరేజీకి చేరే అవకాశముంది. నేడు ఇరు రాష్ట్రాలకు చెందిన ఐజీ స్థాయి అధికారులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అంచనా వేసే అవకాశముంది. 2015 ఫిబ్రవరి 13న నాగార్జున సాగర్ పై ఏపీ, తెలంగాణ పోలీసుల మధ్య ఇలాంటి గొడవే జరిగింది. రెండు ప్రభుత్వాలు పంతానికి పోవడంతో నాగార్జున సాగర్ డ్యామ్ దగ్గర తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. అప్పట్లో తెలంగాణ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఏపీ అధికారులు కుడిగట్టు క్రస్ట్‌గేట్ల స్విచ్‌రూమ్ తలుపులు పగలగొట్టారు. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. డ్యామ్ 13వ గేట్ వరకు ఆక్రమించుకున్న ఆంధ్రా పోలీసులు కుడి కాలువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో ప్రాజెక్టులో ప్రస్తుతం నీటినిల్వ 522 అడుగులకు చేరింది. నీటి విడుదల ఇలాగే కొనసాగితే ప్రాజెక్టు డెడ్ స్టోరేజీకి చేరే అవకాశం ఉన్నది. ఇప్పటి వరకు సుమారు 4 వేల క్యూసెక్కుల నీటిని ఏపీ విడుదల చేసుకున్నది. మరో 12 అడుగుల మేర నీటిని విడుదల చేస్తే డెడ్ స్టోరేజీకి చేరుతుందని అధికారులు తెలిపారు. నాగార్జునసాగర్ డ్యామ్‌పై బుధవారం రాత్రి నుంచి ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. ఏపీ ఇరిగేషన్ అధికారులు సుమారు 500 మంది పోలీసులతో బుధవారం అర్ధరాత్రి ఆంధ్రా ప్రాంతం వైపు ఉన్న ఎంట్రెన్స్ నుంచి డ్యామ్‌పైకి ప్రవేశించ డానికి ప్రయత్నించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్ సిబ్బంది వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఆంధ్రా పోలీసులు డ్యామ్ సెక్యూరిటీ గేట్‌పైనుంచి దూకి, గేట్ మోటర్‌ను ధ్వంసం చేసి గేట్‌ను తెరుచుకొని లోపలికి చొరబడ్డారు. వారిని నియంత్రిస్తున్న ఎస్పీఎఫ్ సిబ్బందిపై దాడిచేశారు. డ్యామ్ సీసీ కెమెరాలు, ఎస్పీఎఫ్ సిబ్బంది ఫోన్లను ధ్వంసం చేశారు. డ్యామ్ 13వ గేట్ వరకు డ్యామ్ తమదని, అక్కడ ముళ్ల కంచెలు, బారికేడ్లు ఏర్పాటు చేసి రోడ్డును మూసి వేశారు. దాంతో రాకపోకలు నిలిచిపోయాయి. డ్యామ్‌పై విధులు నిర్వహించే సిబ్బంది 13వ గేట్ దాటి అటువైపు ఉన్న తెలంగాణ కంట్రోల్ రూమ్ వైపు వెళ్లలేకపోయారు. తెలంగాణ పోలీస్ అధికారులు వచ్చి పరిస్థితిని పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు డ్యామ్ పైన ఇదే పరిస్థితి నెలకొన్నది. కాగా డ్యామ్ నిర్వహణ అంతా తెలంగాణ ప్రభుత్వం చేపడుతుంది. ఆంధ్రా సర్కారుకు ఆ బాధ్యత లేదు. కృష్ణా రివర్ బోర్డు సూచించిన నీటి వాటాల ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు డ్యామ్‌లోని నీటిని వినియోగించుకుంటాయి. ఈ నీటి వినియోగం విషయంలో పలుమార్లు ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వివాదాలు చోటుచేసుకున్నాయి. కాగా, సాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లో అక్రమంగా నీటిని విడుదల చేసుకుంటుండటంతో కృష్ణా ట్రిబ్యునల్‌కు తెలంగాణ అధికారులు ఫిర్యాదు చేశారు.

## హంగ్ వస్తే అవస్థలే !

తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. పోలింగ్ పూర్తయ్యింది…ఇక కౌంటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇవిఎలంను స్ట్రాంగ్ రూమ్‌లకు పంపి పటిష్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. మరోవైపు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయని ప్రకటించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహలు నెలకొన్నాయి. గ్రామాల్లో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. కానీ కొన్ని సర్వే సంస్థలు కొన్ని హంగ్ ను అంచనా వేస్తున్నాయి. హంగ్ రావాలని కూడా కొందరు కోరుకుంటున్నారు. మంత్రి కెటిఆర్ కూడా ఈ సర్వేలను కొట్టి పారేశారు. తుదివిజయం తమదేనని, మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అందుకే ఫలితాలు ఎలా వస్తే ఎలా స్పందించాలన్న దానిపై ముందు గానే అన్ని రాజకీయ పార్టీలు ప్లాన్‌రెడీ చేసుకుంటాయి. అదీ తేడా కొడితే ఏం చేయాలన్న దానిపై ప్లాన్ డీ చేసుకున్నాయి. ఎన్నికల కౌంటింగ్ తర్వాత హంగ్ వస్తే.. ప్రతిష్టంభన ఏర్పడే అవకాశం లేదు. ఓ రెండు పార్టీలు కలిసి ఖచ్చితంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయి. ఆ రెండు పార్టీలు ఏమిటన్నది ఇప్పుడు కీలకం. బీఆర్ఎస్ పార్టీ ఏ జాతీయ పార్టీతో కలుస్తుందన్నదే చర్చనీయాంశం. ఎందుకంటే రెండు జాతీయ పార్టీలు కలవవు. బీఆర్ఎస్‌తో ఓ జాతీయ పార్టీ మాత్రమే కలవాల్సి ఉంటుంది. బిజెపిలో కూడా హంగ్ వస్తుందన్న ఆశలు ఉన్నాయి. హంగ్ వస్తే తమదే విజయం అన్న ధీమాలో బిఆర్ఎస్ ఉంది. ఎన్నికలకు ముందు నుంచే బిజెపి, బిఆర్ఎస్, ఐఎంఐఎం అవగాహనతో ఉన్నాయన్న ప్రచారం ఉంది. తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు ఉన్నాయి. సాధారణ మెజార్టీ రావాలంటే 60 అసెంబ్లీ స్థానాలు సాధించాల్సి ఉంటుంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితికి ప్రత్యేకమైన అడ్వాంటేజ్ ఉంది. ఆ పార్టీకి 60 సీట్ల అక్కర్లేదు. 50 సీట్లు వచ్చినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. ఎందుకంటే.. మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్‌కు ఏకపక్షంగా మద్దతు పలుకుతుంది. అలాగే బిజెపి కూడా పరోక్ష లేదా ప్రత్యక్ష మద్దతుగా సిద్దంగా ఉంది.రెండు పార్టీల మధ్య ఆ అవగాహన ఉంటుంది. ఎలా చూసినా మజ్లిస్‌కు ఆరు నుంచి ఏడు స్థానాలు ఖాయం. నాంపల్లి సిట్టింగ్ స్థానంలో కాంగ్రెస్ గట్టి పోటీ ఇస్తోంది. అక్కడ ఫలితం తారుమారైతే ఆరు స్థానాలు ఖాయం. బీఆర్ఎస్‌కు తగ్గే సీట్లు ఈ వీటితో సరిపోతే పంచాయతీనే ఉండదు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణలో మరోసారి అధికారానికి దూరం అవుతాయి. అంటే హంగ్ వస్తే బీఆర్ఎస్ – మజ్లిస్ కలిసేందుకు మొదటి చాయిస్ ఉంది. మొదటికి బీఆర్ఎస్ కనీసం 50 సీట్లు సాధించాల్సి ఉంటుంది. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ బీఆర్ఎస్ కు ఇన్ని స్థానాలు ఇవ్వడం లేదు. మజ్లిస్ మద్దతు కూడా సరిపోనంత తక్కువగా బీఆర్ఎస్‌కు సీట్లు వస్తే.. ఆ పార్టీకి అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. ఒకవేళ బిఆర్ఎస్‌కు 45 సీట్లు వచ్చినా బిజెపికి కనీసం 15 సీట్లు వస్తే ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఉంటుంది. బీజేపీ పార్టీలతో చర్చలు జరపడానికి అవకాశం ఉంది. మజ్లిస్ ను పూర్తిగా పక్కన పెట్టేస్తే.. బీజేపీకి అంత కన్నా ఎక్కువ సీట్లు వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే ఆ రెండు పార్టీలు కలిసే చాన్స్ ఉంటుంది ఎందుకంటే.. బీజేపీ బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వకుండా ఉండలేదు. కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు తమవంతు ప్రయత్నం చేస్తుంది. దానికి తగ్గట్లుగా రాజకీయాలు చేయడంలో బీజేపీ రాటుదేలిపోయింది.ప్రభుత్వ ఏర్పాటుకు తమపై ఆధారపడే అన్ని సీట్లు సాధించాలని పార్టీ నేతలకు ఎన్నికలకు ముందే దిశానిర్దేశం చేశారని ఇప్పటికే వినిపిస్తోంది. పార్టీ పూర్తి స్థాయిలో మెజార్టీ సాధించడం కష్టమైన పరిస్థితుల్లో బీజేపీ అదే వ్యూహాన్ని అమలు చేసిందని చెబుతున్నారు. ఎన్నికల ఫలితాల ముందు రాజకీయాలకు.. ఎన్నికల ఫలితాల రాజకీయాలకు సంబంధం

ఉండదు. అప్పటి రాజకీయాలు అప్పటివే. బీఆర్ఎస్, బీజేపీ పొత్తుల్ని ఎవరూ కాదనలేరు.

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజార్టీ రాకపోతే కాంగ్రెస్ ఏం చేస్తుందన్నది కూడా ప్రశ్నే. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజార్ట రాకపోతే కాంగ్రెస్ పార్టీకి ప్లాన్ ఉందో లేదో స్పష్టత లేదు. అయితే ఇదే పరిస్తితి కాంగ్రెస్‌కు వచ్చినా ఎఐఎం కూడా సిద్దంగా ఉంటుంది. ఎఐఎం కూడా ఇలాంటి పరిస్థితి రావాలనే కోరుకుంటోంది. గతంలో అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఇలాంటి ప్రకటన చేసిన సందర్భం ఉంది. నిజానికి తెలంగాణ ఎన్నికలు ఇతర పార్టీల కంటే.. కాంగ్రెస్ కు అతి పెద్ద సవాల్. కాంగ్రెస్ మెజార్టీ మార్క్ ను తెచ్చుకుంటే… ఏ సమస్యా ఉండదు. ఓ సారి కాంగ్రెస్ సీఎం ప్రమాణస్వీకారం చేస్తే.. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తారు. గతంలో కేసీఆర్ చూపించిన దారిలోనే వెళ్లవచ్చు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే.. ఆ ప్రభుత్వానికి మజ్లిస్ మద్దతు తెలుపుతుంది. అందులో సందేహం లేదు. కానీ ప్రభుత్వం ఏర్పాటుకు సీట్లు తగ్గితే కాంగ్రెస్ ఏంచేస్తుందన్నది చర్చగా మారింది. తొలుత బొటాబొటీగా 60 సీట్లు వచ్చినా కాంగ్రెస్ అధికారం ఏర్పాటు చేయడం ఖాయం. లేకుంటే మజ్లిస్ మద్దతు ఇచ్చేంత సీట్లు రావాలి. ఒక వేళ అధికారంలో భాగం పంచుకోకపోతే గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వెంట ఉంటారని గ్యారెంటీ ఉంటుంది. అప్పుడు బిఆర్ఎస్‌లో గెలిచినా, బిజెపిలో గెలిచినా గోడదుంకడం ఖాయం.

తెలంగాణ ఫలితాల్లో హంగ్ అంటూ వస్తే అసలు పరీక్ష కాంగ్రెస్ పార్టీకే ఎదురవుతుంది. పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్నపార్టీకి ఎమ్మెల్యేల్ని కాపాడుకోవడం పెద్ద సమస్య అవుతుంది. మరో ఐదేళ్లు ప్రతిపక్షంలో పోరాడటం సమస్యగా మారుతుంది.

## సాగర్ నీటి విడుదల ఆపండి

**నల్గొండ:** నాగార్జున సాగర్ రైట్ కెనాల్‌కు తక్షణమే నీటి విడుదలను ఆపేయాలని కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ నుంచి తమకు ఫిర్యాదు అందిందని తెలిపింది. అక్కడ ఉద్రిక్తతలు తేవద్దని ఎపికి సూచించింది. సాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు 15 టీఎంసీల నీటి విడుదలకు ఒప్పందం కుదిరింది. అక్టోబర్ 10 నుంచి 20వ తేదీ వరకు ఐదు టీఎంసీలు, జనవరి 8 నుంచి 18 వరకు ఐదు టీఎంసీలు,ఏప్రిల్ 8 నుంచి 24వ తేదీ వరకు ఐదు టీఎంసీలు వాడుకునే విధంగా ఇరు రాష్ట్రాలు ఒప్పందం చేసుకున్నాయి. 2014 నుంచి శ్రీశైలం డ్యాం ఏపీ ప్రభుత్వం ఆధీనంలో, నాగార్జునసాగర్ తెలంగాణ ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయని గుర్తుచేసింది. రెండు జలాశయాల్లో నీటి పంపిణీని కేఆర్ఎంబీ పర్యవేక్షిస్తున్నదని, రెండు జలాశయాల నిర్వహణ బాధ్యతలను కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు అప్పగించేందుకు ఇప్పటికే ఇరు రాష్ట్రాలు సూత్రప్రాయంగా అంగీకరించాయని గుర్తుచేసింది. ఇందుకు ఆపరేషన్ ప్రొటోకాల్ రూపొందించే దిశగా చర్చలు కొనసాగుతున్నాయని, అప్పటివరకు ప్రాజెక్టుల నిర్వహణపై యథాతథస్థితిని కొనసాగించాల్సి ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయినప్పటికీ ఏపీ ప్రభుత్వం గతంలో కూడా నాగార్జునసాగర్ డ్యామ్‌ను సైతం ఆక్రమించడానికి యత్నించిందని గుర్తుచేసింది. తాజాగా తెలంగాణ ఎన్నికల్లో నిమగ్నమై ఉండగా, ఇదే అదునుగా బుధవారం అర్ధరాత్రి 100 మంది సాయుధ పోలీసులను దింపి డ్యామ్‌ను అక్రమించేందుకు యత్నించిందని, 13వ గేట్ వద్ద ముళ్ల కంచెను ఏర్పాటు చేసిందని, అక్కడ ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేసిందని తెలిపింది. ఇది అప్రజాస్వామికమని పేర్కొన్నది. కుడి కాలువ ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నదని మండిపడింది.

దీనిపై కేఆర్ఎంబీ వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసింది. దౌర్జన్యపూరితంగా ఏపీ చేపట్టిన నీటి తరలింపును ఆపాలని, డ్యామ్ ఆక్రమణను తొలగించి పూర్వపుస్థితిని పునరుద్ధరించి మొత్తం డ్యామ్ కంట్రోల్‌ను తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించాలని విజ్ఞప్తి చేసింది. డ్యాంను కంట్రోల్‌లోకి తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌కు సహకరించడానికి ఈఎన్సీ హరిరాం, చీఫ్ ఇంజినీర్ ధర్మతోపాటు పలువురు సీనియర్ ఇంజినీర్లను డ్యామ్ వద్దకు పంపించింది.

## అమెరికాలో వైసిపి నేత సత్తారు రాక్షసకాండ

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ఆర్‌సీపీ నేతగా చెలామణి అవుతున్న సత్తారు వెంకటేష్ రెడ్డి అనే వ్యక్తిని అమెరికాలో సెయింట్ లూయిస్ పోలీసులు అరెస్ట్ చేశారు. అమెరికాలో హ్యూమన్ ట్రాఫికింగ్ చేయడం సహా అనేక నేరాల కింద కేసు నమోదు చేశారు. ఇరవై ఏళ్ల యువకుడ్ని చదువు పేరుతో అమెరికాకు తీసుకు వచ్చి ఇంట్లో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాడు. చెప్పిన మాట వినకపోతే ఇష్టం వచ్చినట్లుగా దాడి చేస్తున్నాడు. పీవీసీ పైపులతో కొడుతున్నారు. రోజుకు కనీసం మూడు గంటలుకూడా నిద్రపోనీయకుండా పని చేయించుకుంటూ? పదే పదే హింహిస్తూండటంతో ఆ ఇరవై ఏళ్ల యువకుడు పూర్తిగా బలహీనపడ్డాడు. ఇతని పరిస్థితి చూసిన ఇరుగుపొరుగు వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సత్తారు వెంకటేష్ రెడ్డితో పాటు మరో ఇద్దర్ని అరెస్టు చేశారు. బాధితుడ్ని ఆస్పత్రికి తరలించారు. సెయింట్ చార్లెస్ కౌంటిలోని ఓ ఇంట్లో యువకుడ్ని హింహిస్తున్నారని పోలీసులకు సమాచారం రావడంతో ఆ ఇంటికి వెళ్లారు. ఆ ఇంట్లో వాళు పోలీసుల్ని లోపలికి మొదట అనుమతించలేదు. తర్వాత పోలీసులు బలవంతంగా వెళ్లి చూడటంతో ఓ యువకుడు దయనీయ స్థితిలో ఉన్నాడు. దీంతో అతన్ని ఆస్పత్రికి తరలించి ఆ ఇంట్లో ఉన్న ఇద్దరు తెలుగు యువకుల్ని అరెస్టు చేశారు. పెనుమచ్చ శ్రవన్, పెన్మత్స నిఖిల్ అనే వారిని అరెస్టు చేశారు. బాధితుడ్ని హింసిస్తున్న అసలు వ్యక్తి సత్తారు వెంకటేష్ రెడ్డి అని గుర్తించి అతడ్ని వేరే ఇంట్లో అరెస్టు చేశారు. ముగ్గుర్నీ జైలుకు తరలించారు.

# కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి పోలీసుల వైఫల్యమే: బాలు నాయక్

**చింతపల్లి. డిసెంబర్1 మన సాక్షి.**



చందంపేట మండలం కోరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు గురువారం దాడి చేయడం పోలీసుల పోలీసుల వైఫల్య మే నని దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం వారు దేవరకొండ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసే విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సమస్యాత్మక గ్రామాలైన చందంపేట మండలం లో కంబాలపల్లి, కోరుట్ల, చింతపల్లి మండలంలో కిష్టరాయనపల్లి గ్రామాలలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడి చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఎన్నికల ఏజెంట్స్ ద్వారా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి స్థానిక డిఎస్పి కి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యం ఆరోపించారు. వారి అసమర్థత తోనే కోరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులైన జాల తిలక్ రెడ్డి పై అతని అనుచరులపై దాడికి పాల్పడడం ఆమానుష చర్య అన్నారు. స్థానిక డిఎస్పి టిఆర్ఎస్ పార్టీకి ఏజెంట్గా మరి కానిస్టేబుల్ స్థాయికి దిగజారి పోలీసులు బిఆర్ఎస్ పార్టీ ఏజెంట్గా వ్యవహరించాలని వారు ఆ వేదన వ్యక్తపరిచారు. అధికారులు తప్పు చేసినట్లయితే సహించే ప్రసక్తి లేదని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వచ్చిన తర్వాత ఏ ఒక్క అధికారిని వదిలిపెట్టమని ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని ఆయన అధికారు ల పై విరుచుకుపడ్డారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ ధన బలం, పోలీసు బలం, అధికారపరం, వినియోగించి ప్రజలను తమ వైపు తిప్పుకోవాలని చూసిన ప్రజలు వారిని తిప్పి కొట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పక వస్తుందని దీంతో అధికార పార్టీకి డిసెంబర్ 3 తో కాలం చెల్లుతుంది అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల్లో 30 నుంచి 35 సీట్ల వరకే పరిమితం కానుంది అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజే మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు పథకాలపై తొలి సంతకం ముఖ్యమంత్రి పెడతారన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి దేవరకొండ నియోజకవర్గం లో ని, సిపిఐ, టిడిపి, టీజేఎస్, సిపిఎం, మిత్రపక్షాల పార్టీలకు వారు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వడ్త్యా దేవేందర్ నాయక్, ఎంపీపీ నల్లగా జాను యాదవ్, చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, పి ఎస్ సి హెచ్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు దొంతం సంజీవరెడ్డి, తిప్పతిరుక్మారెడ్డి, పున్న వెంకటేశ్వర్లు లోకసాని శ్రీధర్ రెడ్డి, దొంతిరి రాఘవేంద్రరావు, యుగంధర్ రెడ్డి, యాసాన్ని హనుమంత్, రెడ్డి, బిక్కు నాయక్, ఎండి యోనేస్ ఉమా మహేష్, లోకసాని కృష్ణ, ఎల్ మోహన్, గుర్రం నిరంజన్, అంగిరేకుల నాగభూషణం, గోవర్ధన్, కిన్నెర హరికృష్ణ ఉప్పల శ్రీను, కొండపల్లి రమేష్, కొలుకులపల్లి రామన్, ఉమర్ ఖాసీం మోహన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వాసన్ ఐ కేర్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ప్రారంభం




**శేరిలింగంపల్లి (డిసెంబర్ 1)మన సాక్షి**

దేశంలోని ప్రముఖ కంటి ఆసుపత్రిహోవాసన్ ఐ కేర్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి శాఖను చందానగర్ లో ప్రారంభించింది. డైరెక్టర్ డా. వికాస్ జైన్ మాట్లాడుతూ..వాసన్ ఐ కేర్ ద్వారా ప్రపంచంలోని అత్యుత్తమ నేత్ర వైద్య సదుపాయాలు సామాన్యులకు అందుబాటులో తీసుకువచ్చామన్నారు .హోఅనుభవం అత్యుత్తమమైన సీనియర్ , అనుభవజ్ఞులైన వైద్యులతో సేవలు అందిస్తామని తెలిపారు.వాసన్ చందా నగర్ ఇంచార్జి , చీఫ్ సర్జన్ సీనియర్ కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ రతన్ కుమార్ మాట్లాడుతూ..కంటికి సంబంధించిన సంక్లిష్టమైన, నయం చేయలేని అన్ని వ్యాధులను ఈ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రిలో వైద్యులు గుర్తించి చికిత్స చేస్తారన్నారు

# నారాయణపేట జిల్లాలో ఎన్నికలు ప్రశాంతం: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట టౌన్, డిసెంబర్ 01 మనసాక్షి :-**

నారాయణపేట జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కోయ శ్రీ హర్షవెల్లడించారు. గురువారం జరిగిన పోలింగ్ సందర్భంగా నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాలలో ఉదయంనుంచే ఓటర్లు పెద్ద ఎత్తున బారులు తీరి నిలబడి ఉత్సాహంగా ఓటింగ్ లో పాల్గొన్నారని తెలిపారు.నారాయణపేట నియోజకవర్గ పరిధిలో 78.36%, మక్తల్ 77.13% ఓటు వేయడం జరిగిందని పేర్కొన్నారు. 554పోలింగ్ కేంద్రాలలో జిల్లా యంత్రాంగం, పోలీసుల సహకారంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగిందని పేర్కొన్నారు. ఓటర్లను చైతన్యవంతం చేసే కార్యక్రమాలలో భాగంగా, ప్రజల్లో ఓటు యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగిందన్నారు. యువతకు సంబంధించిన మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఇక పోలింగ్ ప్రక్రియను నిరంతరం క్షణక్షణం పర్యవేక్షణ గావించడానికి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గం వారీగా వెబ్ కాస్టింగ్ ఏర్పాటుచేసి పర్యవేక్షణ గావించడం జరిగిందని, ఏ చిన్న లోటుపాట్లు ఉన్నా కూడా వెంటనే గుర్తించిన అధికారయంత్రాంగం ఎప్పటికప్పుడు సరిచేయడం జరిగిందని పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్లను నియామకం గావించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నారాయణపేట జిల్లాలో శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను అందరి సహకారంతో విజయవంతం చేయగలిగామనీ,ఇందుకుగాను సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈవీయంలను గట్టి భద్రత నడుమ గురువారం రాత్రి వరకు దత్త కళాశాలకు తరలించడం జరిగిందన్నారు. సాధారణ పరిశీలకుడు బీపీ చౌహాన్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగిందన్నారు.

# అర్హులైనవారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి



**మెలియాపుట్టి. డిసెంబర్ 01. మన సాక్షి:**

18 సంవత్సరాల దాటిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని మెలియాపుట్టి తాసిల్దార్ సరోజినీ కోరారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి తాసిల్దార్ కార్యాలయం నుండి మూడు రోజులు జంక్షన్ వరకు ఓటర్ల నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 2 ,3 తేదీలలో ప్రతి గ్రామంలో బిఎల్వోలు ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అర్హులైన వారు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు.ఓటర్లుగా నమోదు చేసుకొని మంచి నాయకున్ని ఎన్నుకోవాలని అన్నారు. విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది పలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. డిటి శంకర్రావు, ఆర్ ఐ. వైకుంఠ రావు, రెవిన్యూ సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచల భద్రత: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్, డిసెంబర్ 01 మనసాక్షి :-**



అసెంబ్లీ ఎన్నికల అనంతరం నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల నుండి పోలింగ్ సామాగ్రి ఈవీఎంలు, వివి పాట్లు అత్యంత పటిష్టమైన భద్రత మధ్య జిల్లా కేంద్రంలోని శ్రీ దత్త బృందావనం కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూముల నందు భద్రపరచడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. మూడించల భద్రతను ఏర్పాటు చేసి, పోలీసు అధికారులకు బందోబస్తు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగిస్తూ సిబ్బందికి సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటుచేసిన కట్టుదిట్టమైన భద్రతను ఎస్పీ పరిశీలించారు. మూడు అంచల భద్రతల మధ్య అత్యంత సురక్షితంగా ఈవీఎంలు, వివి పాట్లను రక్షణ కల్పిస్తున్న కేంద్ర బలగాలు, పోలీసులు మరియు జిల్లా సాయుధ సిబ్బంది అనుక్షణం కంటికి రెప్పల పహారా కాస్తుంటారని తెలియజేశారు. ఎలాంటి నిర్లక్ష్యంనికి అవకాశం లేకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలను తీసుకుంటున్నట్లు, సీసీ కెమెరాలు పనితీరును కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించి రక్షణ అధికారులకు ఎల్లవేళల సూచనలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఎన్నికల నియమావళి ప్రకారం అనుమతి ఉన్న ప్రత్యేక అధికారులే కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శిస్తూ ఎప్పటికప్పుడు రక్షణ చర్యలు చేపడుతున్నారన్నారు. సందర్శించిన అధికారి పేరు, వెళ్లిన సమయం, తప్పనిసరిగా భద్రత అధికారులు ఏర్పాటుచేసిన ప్రత్యేక రిజిస్టార్ల లో పొందుపరుస్తూ సంతకాలను సేక రించాలన్నారు. ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ రాత్రి సమయంలో పెట్రోలింగ్ గస్తీ పకడ్బందీగా నిర్వహిస్తూ భద్రత చర్యలను సమీక్షిస్తూ ఉండాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఇన్చార్జి అధికారులకు సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు

## ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీమ్ భరత్



**శంకర్‌పల్లి: డిసెంబర్ 01: (మన సాక్షి న్యూస్):**

శంకర్‌పల్లి మండల, మున్సిపల్ కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీమ్ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన నివాసంలో భీమ్ భరత్ మాట్లాడుతూ ప్రజలు తమపై చూపిన ఆదరణ వెలకట్టలేనిదని భరత్ అన్నారు. శంకర్‌పల్లి మండల, మున్సిపల్ నాయకులు శుక్రవారం భరత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం భరత్ పోలింగ్ జరిగిన తీరును నాయకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ నసిరుద్దీన్, యువ నేతలు ప్రశాంత్ కుమార్, శ్రీకాంత్ ముదిరాజ్, శశికాంత్ ఉన్నారు.

# శంకర్‌పల్లిలో నాగు పాము కలకలం

**శంకర్‌పల్లి: డిసెంబర్ 01: (మన సాక్షి న్యూస్):**



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి సంగారెడ్డి రోడ్డు పక్కన గల ఖాళీ ప్రదేశంలో శుక్రవారం పాము కలకలం సృష్టించింది. దీంతో ఒక్కసారిగా అక్కడ క్రికెట్ ఆడుతున్న పిల్లలు భయంతో పరుగులు పెట్టారు. పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్లి పోయిందని స్థానికులు తెలిపారు. ఎవరికీ ఏమీ కాకపోవడంతో అక్కడ ఉన్నవాళ్లు అంతా ఊపిరిపీల్చుకున్నారు. పిల్లలు జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ తల్లిదండ్రులకు సూచించారు.

# జనరల్ అబ్జర్వర్ చే 17ఏ ,పి ఓ డైరీ,స్క్రూటీని విజయవంతం: సూర్యాపేట ఆర్ ఓ కె వీరబ్రహ్మాచారి




**సూర్యాపేట డిసెంబర్ 01మనసాక్షి**

జనరల్ అబ్జర్వర్ చే 17ఏ స్క్రూటీని కార్యక్రమం పి. ఓ. డైరీ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినట్లు సూర్యాపేటఎన్నికల రిటర్నింగ్ అధికారి బ్రహ్మాచారి తెలిపారు. శుక్రవారం అగ్రికల్చర్ మార్కెట్ నందు పోటీలో పాల్గొన్న అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో ఎన్నికల అనంతరం ప్రిసైడింగ్ అధికారులు సమర్పించే పిఓ డైరీ ,17 ఏ రిజిస్టర్ , విసిట్ షీట్, బ్లైండ్ ఇన్ ఇన్ఫర్మేషన్ పారాలను జనరల్ అబ్జర్వర్ బాలకృషన్ ముండా క్షుణ్ణంగా పరిశీలన చేసినట్లు తెలిపారు. 271పోలింగ్ కేంద్రాలలో15% పైబడిన పోలింగ్ కేంద్రాల రిజిస్టర్లు, 15% తక్కువ పోలైన పోలింగ్ కేంద్రాల రికార్డులను వారు పరిశీలించారు. సూర్యాపేట నియోజకవర్గంలో అత్యధిక పోలింగ్ శాతం నమోదైన పీస్ 204 అక్కల దేవి గూడెంలో 96.42% అతి తక్కువ పోలింగ్ శాతం నమోదైన పీస్ 99 సాయి త్రివేణి కాలేజీ సూర్యాపేట నందు 33.07% అభ్యర్థులు ఏజెంట్ల కోరిక మేరకు పీఎస్ 86,%ూా% 129 పోలింగ్ కేంద్రాలలో సైతం స్క్రూటీని చేశారు. ప్రిసైడింగ్ అధికారుల సమర్పించిన పోలింగ్ ఏజెంట్లు నమోదు చేసుకున్న వివరాల ప్రకారం సక్రమంగా ఉండడం వలన జనరల్ పోలింగ్ ఏజెంట్లు అభ్యర్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు శ్యాంసుందర్ రెడ్డి, రంగారావు కృష్ణయ్య, మహేందర్ రెడ్డి ,వెంకటేశ్వర్లు, అభ్యర్థులు ఏజెంట్లు పాల్గొన్నారు.

# బి ఎల్ ఆర్ ను పరామర్శించిన రఘువీర్, జైవీర్




**మిర్యాలగూడ, డిసెంబర్ 01, మన సాక్షి**

మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిఎల్ఆర్ ను ఆ పార్టీ నాయకులు శుక్రవారం పరామర్శించారు. స్థానిక బి ఎల్ అర్ ఆఫీస్ నందు పీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైవీర్ జై వీర్ రెడ్డి బిఎల్ఆర్ తల్లి వెంకట రామమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్లు బ్లాక్ ప్రెసిడెంట్ లు మండల నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేఎల్ఎమ్, ఆర్టీజన్ కార్మికుల పదోన్నతులకై పోరాటానికి సిద్ధం

## 1104 యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబు

**నారాయణపేట, డిసెంబర్ 01 , మన సాక్షి**



నారాయణపేట జిల్లా లో 1104 యూనియన్ స్థానిక కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎల్లప్పుడు కార్మికుల పక్షాన ప్రభుత్వం తో, విద్యుత్ యాజమాన్యం తో కార్మికుల సమస్యల పట్ల పోరాటానికి సిద్ధం గా తమ 1104 ముందుంటుదని రాష్ట్ర నాయకులు సాయిబాబు అన్నారు. శుక్రవారం స్థానిక నారాయణపేట ప్రాంతీయ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎల్ఎమ్, ఆర్టీజన్ కార్మికుల పదోన్నతులకోసం తమ యూనియన్ యాజమాన్యం తో మాట్లాడి వారు వినకుంటే కార్మికుల పదోన్నతులకోసం ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉంటామని 1104 ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ యూనియన్ స్వతంత్ర యూనియన్ అని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం ఉన్న ఎల్లప్పుడు కార్మికుల పక్షాన నిలబడి పోరుబాటం చేసే ఏకైక యూనియన్ 1104 యూనియన్ అని రాష్ట్ర కార్యదర్శి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలోకార్మికుల ను కలిగిన యూనియన్ 1104 యూనియన్ కావున ఈ యూనియన్ కార్మికుల కోసం ఏర్పడిన నాయకత్వం అని సాయిబాబు ఈ సందర్భంగా కార్మికులలకు పిలుపు నిచ్చారు. జేఎల్ఎమ్ లకు ఏఎల్ఎమ్ పదోన్నతులకోసం మరియు ఆర్టీజన్ లకు గ్రేడ్ -1 వారికి స్పేషల్ గ్రేడ్, గ్రేడ్-2 వారికి గ్రేడ్ -1 పదోన్నతులకోసం ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబు ను, రీజియన్ అధ్యక్షుడు స్వామి, కార్యదర్శి పండును శాలువా పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట డివిజన్ అధ్యక్షుడు మొగులప్ప, సెక్రటరీ యాదయ్యాగౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, అడిషనల్ సెక్రటరీ రవీంద్ర చారీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోవింద్ రాజు, ఫోర్ మోన్ మల్లికార్జున్, ఎల్.ఐ. నజీర్, శంకర్ నాయాక్, నాగులపల్లి శ్రీను, వెంకట్ రెడ్డి, బాండి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# చివ్వెంల ఎస్సై విష్ణును సస్పెండ్ చేయాలి

## ఓటర్లను అసభ్య పదజాలంతో దూషించిన ఎస్సై బహిరంగ క్షమాపణ చెప్పాలి

**చివ్వెంల డిసెంబర్ 1 మనసాక్షి**



ఓటర్లపై అసభ్య పదజాలం ఉపయోగించి, భయభ్రాంతులకు గురిచేసిన చివ్వెంల మండల ఎస్సై విష్ణు మూర్తి ని తక్షణమే సస్పెండ్ చేయాలని చివ్వెంల గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం చివ్వెంల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గ్రామానికి చెందిన పలువురు మాట్లాడుతూ గురువారం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో మేము చివ్వెంల మండల కేంద్రంలో ఉన్న జెడ్పి.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల 203 పోలింగ్ బూత్ లో ఓట్లు వేసేందుకు మూడు గంటల నుంచి వేచి ఉన్నమని, పోలింగ్ బూత్ లో గ్రామానికి చెందిన వ్యక్తి ఓటు వేద్దానికి లోపలికి వెళ్ళగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ రాములు అతన్ని బయటికి వెళ్ళమని చెప్పడంతో వారిద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది ఆ సమయంలో అక్కడే ఫోన్ మాట్లాడుతూన్న ఎస్ఐ విష్ణుమూర్తి వచ్చి, కానిస్టేబుల్ వద్ద ఉన్న లాఠీ తీసుకొని అమాంతం కొట్టడానికి ఓటర్ల మీదకి వస్తూ, అసభ్య పదజాలంతో నోటికి వచ్చిన మాటలతో ఓటర్లను దూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. సార్ ఎందుకు తిడుతున్నారని మేము ప్రశ్నించడంతో మేము మాట్లాడేది వీడియో తీసుకుంటూ,మమ్మల్ని బ్లాక్ మెయిల్ చేయడానికి వీడియో తీశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఎస్ఐ విష్ణుమూర్తి మాట్లాడేటప్పుడు మా దగ్గర మొబైల్ ఫోన్లు అనుమతి లేనందున రికార్డ్ చేయలేకపోయామని,ఎస్ఐ మాత్రం మేము ఎదురు తిరిగి ఎందుకు తిట్టారని ప్రశ్నించే క్రమంలో తన మొబైల్ లోవీడియో రికార్డ్ చేశారని తెలిపారు.పోలింగ్ కేంద్రంలో అధికార పార్టీ నాయకుల్ని కూర్చోబెట్టి వారికి తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఓటర్లు,ప్రజల పట్ల స్నేహపూర్వకంగా ఉండాల్సిన ఎస్ఐ, మమ్మల్ని తిట్టడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివ్వెంల మండలంలో అధికార పార్టీకి చెందిన ఒకరిద్దరి నాయకుల చెప్పుచేతల్లో పనిచేస్తున్నారని మాలాంటి సాధారణ ఓటర్ల పై తన ప్రతాపం చూపిస్తున్నారని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఎస్సై విష్ణు ప్రవర్తించిన విధానంపై విచారణ చేసి అతన్ని సస్పెండ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె మధుకర్ రెడ్డి,సీనియర్ నాయకులు కొనతం అప్పి రెడ్డి,వేముల చిన్న, ఎం.డి జాఫర్,మెరిగా వెంకటేష్, సాయి,వేముల మనోహర్, శిగ వెంకటేష్, కొంతం నరేష్ రెడ్డి, అప్పీ రెడ్డి,కుంచం నవీన్,నర్సింహా,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు అభివాదం తెలుపుతున్న బాలు నాయక్



**చింతపల్లి. డిసెంబర్ 1 మనసాక్షి.**

దేవరకొండ నియోజకవర్గం లో జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా 1.27,181 పురుషుల ఓటర్లు ఉండగా 1,24,421 మహిళ ఓటర్లు ఉన్నారు అందులో 16 గురు అదనపు ఓటర్లు నియోజకవర్గంలో ఓటు కలిగి ఉన్నారు. నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లు 2.51,622 మొత్తం ఓట్లుకలిగి ఉన్నాయి. ఈ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలు ఏ విధంగా జరిగాయో తలపించే విధంగా ఈ శాసనసభ ఎన్నికలు కూడా అదే విధంగా దేవరకొండ నియోజకవర్గంలో ఈసారి అసెంబ్లీ ఎన్నికలు రెండు మండలాల్లో చిన్నచిన్న ఘర్షణలు తలెత్తాయి.అందులో చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామంలో ఓటింగ్ బూతులో తోపులాట జరిగింది. అదేవిధంగా చందంపేట మండలం ధర్మపురి తండాలో బి ఆర్ ఎస్, కాంగ్రెస్ ఇరువర్గాల మధ్య కొంత ఘర్షణ తలెత్తింది పోలీసులు కలగజేసుకొని ఘర్షణ ను సద్దుమణి చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాల నాయక్ చింతపల్లి మండలంలో స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో జరిగిన ఓటింగ్ సరళని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా చింతపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి టిఆర్ఎస్ పార్టీ కంటే కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు లీడ్ ఇస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కలుసుకొని వారు అభివాదం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం డిసిసి ఉపాధ్యక్షులు దొంతం సంజీవరెడ్డి అంగిరేకుల గోవర్ధన్ దొంతం వెంకట నరసింహారెడ్డి వైస్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్ కాయ తి జితేందర్ రెడ్డి దాసరి శ్రీనివాస్ యాదవ్ మునుకుంట్ల శేఖర్ గౌడ్ కొప్పుల జంగయ్య గౌడ్ ముచ్చర్ల యాదగిరి లింగంపల్లి వెంకటయ్య కాసారం శ్రీనివాస్ ఎంపీపీ వాంకుడోత్ రవి ఎరుకల వెంకటయ్య గౌడ్ సమ్మిడి రవిశంకర్ రెడ్డి కొండల్ యాదవ్ హనుమాన్ నాయక్ మీ శత్రు నాయక్ ఎస్ శత్రజ్ఞు రాజు గడ్డం పురుషోత్తం రెడ్డి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


## చేయూతనిచ్చినందుకు చేతులెత్తి మొక్కుతున్నా పామెన భీమ్ భరత్

**చేవెళ్ల: డిసెంబర్ 01: (మన సాక్షి న్యూస్):**



కాంగ్రెస్ పార్టీని ఆదరించి, అభిమానించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి జన్మంతా రుణపడి ఉంటానని, ప్రతి ఒక్కరికి పేరుపేరునా చేతులెత్తి మొక్కుతూ పాదాభివందనం చేసుకుంటున్నానని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీమ్ భరత్ తెలిపారు. శు క్రవారం ఆయన నివాసంలో మాట్లాడుతూ ఎన్నికల్లో తనతో పాటే కొంతకాలంగా సైనికుల్లా సేవలు అందించిన పార్టీ కార్యకర్తల పాదాలకు మొక్కుతున్నానని అన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## చేవెళ్లలో చిరుత సంచారం



**చేవెళ్ల: డిసెంబర్ 01: (మన సాక్షి న్యూస్):**

చేవెళ్ల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో మాతా మాణికేశ్వరి ఆలయం సమీపంలో కట్టెల మిషన్ దగ్గర చిరుత సంచరించినట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శు క్రవారం చిరుత రోడ్డు దాటుతుండగా చూసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఫారెస్ట్ అధికారులు సత్వరమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పాలవరం గ్రామం నుంచి వ్యక్తి అదృశ్యం

**అనంతగిరి డిసెంబర్ 01 మన సాక్షి**



మండల పరిధిలోని పాలవరం గ్రామానికి చెందిన మట్టపల్లి బాబు (62)అనే వ్యక్తి అదృశ్యమైనట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.శుక్రవారం వారి కుమారుడు మట్టపల్లి కిరణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పది రోజుల క్రితం వారి తండ్రి ఇంటి వద్ద నుంచి వెళ్లి మరలా తిరిగి రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు.చుట్టుపక్కల గ్రామాలలో పలుచోట్ల వెతికినప్పటికీ ఎక్కడా కనిపించలేదని తెలిపారు.ఆచూకీ తెలిసినవారు 9652049210,7659061904 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని సందర్భంగా వారు కోరారు.

## నల్లగొండ జిల్లాలో భారీగా పోలింగ్

**నల్లగొండ, డిసెంబర్ 1 , మనసాక్షి**

నిన్న జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికలలో నల్లగొండ జిల్లాలోని ఆరు శాసనసభ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుండి రాత్రి పొద్దుబోయే వరకు జరిగిన ఓటింగ్లో భారీ పోలింగ్ నమోదయింది .శుక్రవారం ఉదయం వరకు పూర్తి నమోదు శాతం అందింది. దేవరకొండ నియోజకవర్గం లో రెండు లక్షల 50 యొక్క వెయ్యి 62 2ఓట్లకు గాను రెండు లక్షల 12,593 ఓట్లు నమోదయి 85. 58% నమోదయింది. అలాగే నాగార్జునసాగర్ లో రెండు లక్షల 33 వేల 412 కోట్లకు గాను రెండు లక్షల 2 వేల 35 ఓట్లు నమోదు అయ్యి 85.79% ఓటింగ్ జరిగింది. అలాగే మిర్యాలగూడలో 231,391 ఓట్ల గాను 1,93,185 ఓట్లు పోలై 83.49% ఓటింగ్ జరిగింది. అలాగే నల్లగొండలో 244460 ఓట్లకు గాను ఒక లక్ష 99 వేల 479 ఓట్లు ఓటింగ్ జరిగి 81.6% నమోదయింది .అలాగే మునుగోడులో 252, 648 ఓట్లకు గాను 232,158 ఓట్లు పూలై 91.89 శాతం నమోదయింది .అలాగే నకిరేకల్ లో రెండు లక్షల 50 వేల ఐదు వందల నలభై ఏడు ఓట్ల గాను 217,149 ఓట్లు పోలై 86.67% నమోదయింది.

## అయ్యప్ప స్వాముల దర్శించుకున్న జెడ్పిటిసి



**నాగిరెడ్డిపేట్, డిసెంబర్,01, మన సాక్షి:**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం నుండి శబరిమలకు కాలినడకన వెళ్తున్న అయ్యప్ప భక్తులను శుక్రవారం రాష్ట్ర జెడ్పిటిసిల ఫోరం ప్రధాన కార్యదర్శి, నాగిరెడ్డిపేట జడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి దర్శించుకున్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు చంద్రం గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలినడకన వెళ్తున్న ఐదుగురు భక్తులను దర్శించుకుని పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అయ్యప్ప భక్తుల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ప్రజలంతా అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు జెడ్పిటిసి మనోహర్ రెడ్డి తెలిపారు.

## బిజెపి గెలవడం ఖాయం

### - దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు



**దుబ్బాక, డిసెంబర్ 01, మనసాక్షి :**

దుబ్బాక ఎన్నికల్లో దుబ్బాకలో బిజెపి గెలవడం ఖాయమనిదుబ్బాక ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ.... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఉపయోగించుకోవడం జరిగిందన్నారు. జరుగుతున్నటువంటి సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని సంపూర్ణమైన విశ్వాసం ఉందన్నారు. ఏరోజు ఎవరిని ఇబ్బందులకు గురిచేసిన ప్రజలు చాలా స్పష్టంగా ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించి పేద ప్రజల పక్షాన ఉండేటటువంటి సకలజనుల కోసం పనిచేసేటటువంటి సౌభాగ్య తెలంగాణ కోసం ప్రజలు మార్పు కోసం ఓటు వేస్తున్నారని సంపూర్ణమైన విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అరిగే కృష్ణ, బాలేష్, తో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు ఎమ్మెల్యే బిక్ష



**దుబ్బాక, డిసెంబర్01, మనసాక్షి:**

నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకలోని మండలంలో ఉన్న అయ్యప్ప మాల దీక్ష భక్తులకు శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవినేని రఘునందన్ రావు తన ఇంట్లో భిక్ష మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాల ధారణ వేసిన వ్యక్తుల తో ఆశీర్వాదం తీసుకున్నారు. మాట్లాడుతూ... అయ్యప్ప మాల ఎంతో పవిత్రమైనదని అన్నారు. మాల ధారణ వేసిన స్వాములకు బిక్షపెట్టడం ఎంతో పుణ్యమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దుబ్బాక గురుస్వామి పెనిశెట్టి సుభాష్ గుప్త, సంతోష్ గౌడ్, అరుణ్, హెచ్.పీ రాజశేఖర్, వెంకట స్వామి చారి, బోయ రాజశేఖర్, వెంకట్రాజం తోపాటు మాలాధారణ భక్తులు, బిజెపి నాయకులుపాల్గొన్నారు.

## నారాయణఖేడ్ ఫలితాలపై ఎవరి ధీమా వారిదే

**కంగ్టి , డిసెంబర్ 01, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో బిఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీ లు ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గం లోని 296 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 76 శాతం ఓటింగ్ జరిగింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహా రెడ్డి భూపాల్ రెడ్డి, హ్యాట్రిక్ విజయం ఖాయమని కొన్ని ఎగ్జిట్ పోల్స్ తెలుపగా, మరికొన్ని కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పి.సంజీవరెడ్డి గెలుస్తారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.అయితే వీరిద్దరి మధ్య గెలుపు ఓటమి నెలకొంది. ఎవరు గెలుస్తారో ఆదివారం వరకు వేచి చూడాల్సిందే అన్నారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

**దోమ, డిసెంబర్ 01,మనసాక్షి.**



ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ యువకుడు మృతి చెందిన విషాద సంఘటన వికారాబాద్ జిల్లా దోమ మండలం లింగనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన మైస నరేష్ (23)అనే యువకుడు గురువారం రాత్రి ఎప్పటిలాగే అన్నంతిని నిద్రించాడు. నరేష్ తెల్లవారి చూసేసరికి ఇంట్లో లేకపోవడంతో గ్రామంలోని పొలాల దగ్గరకు వెళ్లి వెతకగా..కర్ణమోని బావిలో మృతదేహం లభిం చిందని వారు తెలిపారు. పొలానికి వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెంది ఉంటాడని వారు పేర్కొన్నారు. నరేష్ మృతిపట్ల ఎవరిపై ఎలాంటి అనుమానం లేవని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. నరేష్ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ డే దినోత్సవ ర్యాలీ




**ఎల్లారెడ్డి ,డిసెంబర్ 1 మన సాక్షి:**

ఎల్లారెడ్డి డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎయిడ్స్ డే పై అవగాహన నిర్వహించారు. ప్రతి సంవత్సరంలో డిసెంబర్ ఒకటో తారీఖున ఎయిడ్స్ డే నిర్వహిస్తారని ,ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వన్ యూనిట్ 2 మరియు వాలంటీర్లు అధ్యాపక బృందం కలిసి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ కృష్ణ ప్రసాద్, గోదావరి, వారు మాట్లాడుతూ. ఎయిడ్స్ కు మందు లేదు నివారణ ఒకటే మార్గం అని సూచించారు మరియు ఎయిడ్స్ అంటుకునే వ్యాది కాదు అంటించుకునే వ్యాది అని అన్నారు ర్యాలీలో వాలంటీర్లు నిన్నదాలు చెస్తు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి బాలాజీ నగర్ తండాలో ఉన్న రోడ్ ల పై తిరుగుతూ ర్యాని ని అడవి లింగాల బస్సు స్టాప్ వరకు కొనసాగించి అనంతరం తిరిగి ప్రభుత్వ కళాశాలకు ర్యాలీగా వచ్చారు.. ఈ ర్యాలీలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ మరియు యూనిట్ 2 వాలంటీర్లు ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ మెంబెర్ రాణి, తో పాటు అధ్యాపకులు ,ప్రభాకర్ రావు, గంగారెడ్డి,చంద్ర కాంత్, సంతోష్,శశిధర్, మొయిహిన్ సురేష్ రెడ్డి లు పాల్గొన్నారు .

# పోలీస్ పహారా నడుమ నాగార్జున సాగర్ డ్యామ్





**నాగార్జున సాగర్, డిసెంబర్,01**

నాగార్జునసాగర్ వద్ద మళ్లీ యుద్ధ వాతావరణం నెలకొంది.తెలంగాణ ప్రాంతం నుండి దాదాపు వేయి మంది పోలీస్ బలగాలతో పహారా కాస్తున్నారు.ఇటు తెలంగాణ పోలీసులు,అటువైపు ఆంధ్ర పోలీసులు బలగాలతో డ్యామ్ పరిసరాలు క్షణం..క్షణం..ఉత్కంఠ నెలకొంది. గురువారం ఏపీ అధికారులు కృష్ణ రివర్ యాజమాన్యానికి గాని తెలంగాణ ప్రభుత్వానికి గాని ఎలాంటి సమాచారం లేకుండా ఏకపక్ష నిర్ణయాయంతో బలవంతంగా నాగార్జునసాగర్ కంట్రోల్ రూమ్ ను పూర్తిగా తమ ఆధీనంలో తీసుకొని కుడి కాలువ నుండి 2వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసుకున్నారు. తాగునీటి కోసమే నీటి విడుదల చేసుకున్నట్లు ఏపీ ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం సాగర్ నీటి మట్టం 523అడుగుల చేరువలో ఉంది. మరో 12 అడుగులకు చేరితే డెడ్ స్టోరోజికి చేరే అవకాశం ఉంది.

నిన్నటి నుంచి నీటి విడుదల కొనసాగుతోంది. దీంతో హైదరాబాద్ తాగునీరు సమస్య ఏర్పడే అవకాశం ఉందని నీటిపారుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు అయితే ఇప్పటికే కృష్ణ రివర్ బోర్డ్ కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిన విషయం తెలిసిందే. పలనాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఆంధ్ర ప్రాంతం వైపు నాగార్జునసాగర్‌లో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో డ్యాం వద్ద ఎలాంటి పరిస్థితులు తలెత్తుతాయోనన్న ఉత్కంఠ నెలకొంది. నాగార్జున సాగర్ డ్యామ్ విషయంలో ఇరు రాష్ట్రాల పోలీసుల మధ్య బుధవారం మొదలైన వివాదం రెండవరోజు శుక్రవారం కూడా కొనసాగుతుంది. ప్రాజెక్టులోని 26 గేట్లలో 13 గేట్లు ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వస్తాయని ఏపీ పోలీసులు పేర్కొంటున్నారు. డ్యామ్‌ని కబ్జా చేసేందుకు ఇంకా ప్రయత్నిస్తున్నారు.

13వ గేటు వద్ద మూడంచెల భారీకేడ్లను మరియు ముళ్ల కంచెను ఏర్పాటు చేసుకొని తెలంగాణ ప్రాంతం నుండి ఎవరిని అనుమతించడం లేదు. ఉదయం ఇరిగేషన్ ఉన్నత అధికారులు మరియు పోలీస్ అధికారులు నాగార్జునసాగర్ డ్యాం కు చేరుకొని పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.మధ్యాహ్నం ఇరు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు చర్చలు జరిపారు.అయిన ఫలితం లేదు.శుక్రవారం మధ్యాహ్నం నాగార్జున సాగర్ ఇరిగేషన్ అధికారుల తో కే.ఆర్.ఎంబీ (%ఎతీఎఎ%) బృందం వీడియో కాన్ఫరెన్స్ లో మాటడారు.. మూడో నుంచి జరుగుతున్న పరిణామాలని కె ఆర్ ఎం బి సభ్యులకు వివరించడం జరిగింది అనంతరం కె.ఆర్.ఎం.బి సభ్యులు అజయ్ కుమార్ గుప్తా స్పందిస్తూ ఆంధ్ర ప్రదేశ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి లేక ద్వారా తెలపడం జరిగింది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే నేడు కేంద్ర బలగాలను దించే ఆలోచన ఉంది.

## బిఆర్ ఎస్ అభ్యర్థి ఘనవిజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు

**హత్నూర, డిసెంబర్ 01,మన సాక్షి:**

నర్సాపూర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వాకిటి సునితాలక్ష్మారెడ్డి ఘన విజయం సాధించాలని నర్సాపూర్ నియోజకవర్గ హత్నూర మండల బీఆర్ఎస్ మైనారిటీ యువ నాయకులు ఈతేశ్యామ్,సాబేర్, మొహమ్మద్ నసీర్ ,అస్లామ్, జాహేద్. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా, ఏ ఎస్ పేట గ్రామం రహమతాబాద్ కాజా నయాబే రసూల్ అమ్మాజాన్ దర్గాలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గం నుండి సునితాలక్ష్మారెడ్డి గారు ఘన విజయం సాధించాలని నెల్లూరు జిల్లా లోని రహెమతాభాధ్ అమ్మాజాన్ దర్గా లో చాధార్ ,దట్టి ,ఫూల్ సమర్పించి ప్రత్యేక ధువా ప్రార్థనలు చేయడం జరిగిందని తెలిపారు.



## ఖేడ్ గీతం యూనివర్సిటీ లో బ్యాలెట్ బాక్సులు భద్రం: ఆర్డీవో




**కంగ్టి, డిసెంబర్ 01, మన సాక్షి:-**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ అసెంబ్లీ ఎన్నికల ఈవీఎం బ్యాలెట్ బాక్సులు రుద్రారం గీతం యూనివర్సిటీ స్ట్రాంగ్ రూమ్ కు తరలించి భద్రపరిచామని నారాయణఖేడ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో వెంకటేష్ శుక్రవారం తెలిపారు. నియోజకవర్గంలో 81శాతం ఓటింగ్ జరిగిందన్నారు. రుద్రారంలోని గీతం యూనివర్సిటీలో ఎల్లుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందన్నారు. అప్పటివరకు అక్కడ ఈవీఎం, వివి ప్యాడ్లను గీతం యూనివర్సిటీలో భద్రపరిచినట్లు చెప్పారు.

# అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు..

### - స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర కేంద్ర బలగాలతో బందోబస్తు...






**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్01, మనసాక్షి**

సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాలకు తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వేరు వేరు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఒక్కో నియోజకవర్గంలో 14о1 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నారు. లెక్కింపులో జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు లెక్కించనున్నారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం కు 3 టేబుల్ లను ఏర్పాటు చేసి ఒకే రౌండ్ లో లెక్కింపు పూర్తి చేస్తారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం కు 4 టేబుల్ లను ఏర్పాటు చేసి ఒకే రౌండ్ లో లెక్కింపు పూర్తి చేస్తారు. అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాలులో 14 టేబుల్ లను ఏర్పాటు చేయనున్నారు.ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 21 రౌండ్లు, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో 19 రౌండ్ల లో ఈవీఎంలలో నీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద భారీ భద్రత తంగల్లపల్లి మండలం బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బలగాలతో స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర బందోబస్తు ఏర్పాటు చేశారుఎన్నికల కమిషన్ అనుమతి ఉన్నవారికే స్ట్రాంగ్ రూమ్స్ లోకి అనుమతి ఇస్తున్నారు.



# అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు





**నల్లగొండ, డిసెంబర్ 1 ,మనసాక్షి.**

నల్గొండ జిల్లాలో ఈ నెల 3 వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు. తిప్పర్తి మండలం అనిశెట్టి ధుప్పల పల్లి లోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాం లో డిసెంబర్ 3 ఉదయం 8 గంటలకు నల్గొండ, మిర్యాలగూడ. దేవరకొండ. మునుగోడు గోడ్, నకిరేకల్, నాగార్జున సాగర్ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపును చేపట్ట నున్నట్లు తెలిపారు.

లెక్కింపునకు ఏర్పాట్లు 3న జరగనున్న ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తిప్పర్తి మండలం



అనిశెట్టి ధుప్పల పల్లి లోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాం లో లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు నల్గొండ,మిర్యాలగూడ,దేవరకొండ,మును గోడ్,నకిరేకల్,నాగార్జున సాగర్ నియోజకవర్గాలకు అసెంబ్లీనియోజక వర్గాలకు వేరు వేరు కౌంటింగ్ హాల్ లను ఏర్పాటు చేశారు. ఒక్కో నియోజకవర్గంలో ఈవీఎం ల ఓట్ల లెక్కింపుకు 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నారు.

లెక్కింపులో జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు లెక్కించనున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు ప్రతి నియోజకవర్గానికి అదనంగా టేబుళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద భారీ భద్రత ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బలగాలతో స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ అనుమతి ఉన్నవారికే స్ట్రాంగ్ రూమ్స్ లోకి అనుమతి ఇస్తున్నారు. స్ట్రాంగ్ రూం ల వద్ద 24 7 పటిష్ట నిఘా , భద్రతను ఏర్పాటు చేశారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**సూర్యాపేట రూరల్, 01 డిసెంబర్, మనసాక్షి**

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి స్టేజి వద్ద హైదరాబాద్ విజయవాడ హైవే పై శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కేతపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కంచాని బుచ్చి నరసయ్య వయసు (59) కులం యాదవ్ అను అతను తన స్వగ్రామమైన కొత్తపేటకు వెళ్లి తిరిగి సూర్యాపేటకు వస్తుండగా తన యొక్క ద్విచక్ర వాహనం టీవీఎస్ ఎక్సెల్ టీఎస్29ఎఫ్1729 పై తన భార్య కంచాని జానకమ్మ వయసు 57 ఆమెను ఎక్కించుకొని సూర్యాపేట కు వస్తుండగా పిల్లలమర్రి దగ్గర రోడ్డు దాటుతుండగా విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న అశోక్ లేలాండ్ గూడ్స్ డ్రైవర్ దేవర శివకుమార్ తన గూడ్స్ వాహనం టిఎస్ 07 యూకే 9415 ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి టీవీఎస్ ఎక్సెల్ కు టక్కరి ఇవ్వగా బుచ్చి నరసయ్య తల వెనక భాగమున ఎడమ కాలుకు బలమైన దెబ్బలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. వెనకాల కూర్చున్న మృతుని భార్య జానకమ్మ ఎడమ కాలు విరిగి తలకు బలమైన దెబ్బలు తగలగా సూర్యాపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది మృతునికి ఒక కొడుకు కంచాని శ్రీనివాస్ ఒక కూతురు కలరు. కొడుకు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు సూర్యాపేట రూరల్ ఎస్సై సాయిరాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# 17 నుంచి 593కు పెరిగిన షేరు..

మీరు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? దీర్ఘకాలం పాటు హోల్డ్ చేస్తున్నారా? షార్ట్ టర్మ్‌లోనే మంచి లాభాలు ఆశిస్తున్నారా? చాలా వరకు పెట్టుబడులు పెట్టి ఓపికతో ఎదురుచూస్తే దీర్ఘకాలంలో అదిరిపోయే రిటర్న్స్ ఇచ్చే స్టాక్స్ చాలానే ఉంటాయి. అయితే కొన్ని స్టాక్స్ షార్ట్ టర్మ్‌లో అద్భుతమైన లాభాలు అందిస్తాయి. కానీ మనం ఇప్పుడు మాట్లాడుకోబోయే స్టాక్ మాత్రం షార్ట్ టర్మ్‌లో అదే విధంగా లాంగ్ టర్మ్‌లో ఇన్వెస్టర్లకు మంచి లాభాలు అందించడం విశేషం. 6 నెలల్లోనూ వందల శాతం మేర స్టాక్ పెరిగింది. అయితే మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకుంటే మంచిది. అప్పుడే పెద్దగా రిస్క్ లేకుండా లాభాలు ఆశించవచ్చు.

ఆ స్టాక్ పేరే జై బాలాజీ ఇండస్ట్రీస్ లిమిటెడ్. ఈ స్టాక్‌లో ఐదేళ్ల కిందట రూ. 50 వేలు ఇన్వెస్ట్ చేసినా.. ఇప్పుడు వారి సంపద రూ.18 లక్షలు కావడం విశేషం. అదే లక్ష పెట్టుబడి పెట్టినోళ్లకు రూ. 36 లక్షలొచ్చాయి. జై బాలాజీ ఇండస్ట్రీస్ 1999లో ప్రారంభమైంది. 2023, సెప్టెంబర్ వరకు అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. ఈ స్టీల్ స్పాంజ్ ఐరన్ బిజినెస్ కంపెనీలో ప్రమోటర్ల వాటా 60 శాతానికిపైగా ఉంది. %ఖీ××% వాటా 0.76 శాతం కాగా.. పబ్లిక్ హోల్డింగ్స్ 17.46 శాతంగా ఉంది. ఈ జై బాలాజీ కంపెనీ మార్కెట్ విలువ రూ. 9.65 వేల కోట్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 641.90 కాగా.. కనిష్ట విలువ రూ. 39.05. ఇక శుక్రవారం సెషన్ ముగిసే సరికి ప్రస్తుతం రూ. 593 వద్ద ఉంది. ఈ స్టాక్ షార్ట్ టర్మ్‌లో అలాగే లాంగ్ టర్మ్‌లో ఎలాంటి రిటర్న్స్ ఇచ్చిందో ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రస్తుతం కాస్త ఒడుదొడుకుల్లో ట్రేడవుతున్న ఈ స్టాక్ గత 6 నెలల కాలంలో ఏకంగా 630 శాతం పెరిగింది. అంటే 6 నెలల కిందట మే నెలలో ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెడితే ఇప్పుడు వారి సంపద రూ. 7.30 లక్షలకు చేరింది. ఇక ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూస్తే దాదాపు 1000 శాతం పెరిగింది. ఈ సంవత్సరం ఆరంభంలో ఇందులో రూ. లక్ష పెట్టుబడి పెట్టినోళ్లకు రూ. 10 లక్షలకుపైగా లాభం వచ్చింది. ఏడాది వ్యవధిలో 1350 శాతం పెరిగింది. లక్షను రూ. 15 లక్షలు చేసిందన్నమాట. షార్ట్ టర్మ్‌లో కాదు.. లాంగ్ టర్మ్‌లో అంటే గత ఐదేళ్లలో మైండ్ బ్లోయింగ్ రిటర్న్స్ అందించింది. ఈ క్రమంలో 3388 శాతం పెరిగింది. ఈ లెక్కన ఐదేళ్ల కింద లక్ష పెట్టుబడితో ఈ షేర్లు కొన్నవారు అలాగే హోల్డ్ చేసినట్లయితే ఇప్పుడు వారి చేతికి రూ. 35 లక్షలు రావడం విశేషం. రానున్న రోజుల్లోనూ ఈ స్టాక్ పుంజుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు.

కొత్త సంవత్సరానికి ముందు, ఏడాది చివర్లో మంచి మంచి ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. ఇంకా కొనాలంటే ఇప్పుడే కొనుగోలు చేయడం బెటర్ అని చెబుతున్నారు. వచ్చే సంవత్సరం జనవరి నుంచి కార్ల ధరలు పెరగనున్నట్లు ఇప్పటికే కొన్ని కంపెనీలు ప్రకటించాయి. అవేంటో చూడండి. దిగ్గజ కార్ మేకర్, దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ కీలక ప్రకటన చేసింది. 2024 జనవరి నుంచి కార్ల ధరల్ని పెంచనున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు ఫైలింగ్‌లో వెల్లడించింది. పెరిగిన ఒత్తిడి సహా ద్రవ్యోల్బణం, నిర్వహణ వ్యయాలు పెరుగుతున్న కారణంగా కార్ల రేట్లను పెంచాల్సి వస్తుందని స్పష్టం చేసింది. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతుండటం సహా ముడి సరకు ధరలు కూడా పెరగడంతో కార్ల ధరల్ని పెంచుతున్నట్లు తెలిపింది మారుతీ సుజుకీ. ఈ ధరల పెంపు జనవరి నుంచి వర్తిస్తుందని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. అయితే ఎంత శాతం పెంచుతుందో మాత్రం ప్రకటించలేదు. మోడళ్లను బట్టి ఈ ధరల పెంపు ఉంటుందని తెలిపింది మారుతీ సుజుకీ. రూ. 3.54 లక్షల నుంచి రూ. 28.42 లక్షల ధరల శ్రేణిలో ఆల్టో నుంచి ఇన్‌విక్టో వరకు వివిధ మోడళ్లను విక్రయిస్తోంది మారుతీ సుజుకీ. ఈ కంపెనీ చివరిసారిగా ఈ ఏడాది ఏప్రిల్‌లో తన అన్ని రకాల కార్ మోడళ్ల ధరల్ని పెంచింది.

# మీరు కారు కొనాలనుకుంటున్నారా?



దీని గురించి జనవరిలో ప్రకటన చేసింది. ఇది 1.1 శాతం మేర పెరిగిందని చెప్పుకొచ్చింది. ఇక మారుతీ సుజుకీ విక్రయాలు ఇటీవలి కాలంలో అక్టోబర్ నెలలో భారీగా పెరిగాయి. ఒక నెలలో అత్యధికంగా 1,99,217 యూనిట్లను ఆ నెలలో అమ్మడం రికార్డు. అంతకుముందు ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 19 శాతం ఎక్కువ.

ఈ కార్ మేకర్ బాటలోనే మరో దిగ్గజ కంపెనీ కూడా కీలక ప్రకటన చేసింది. జర్మనీకి చెందిన విలాసవంతమైన కార్ల తయారీ కంపెనీ ఆడి ఇండియా.. తమ వాహనాల ధరల్ని 2 శాతం మేర పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. ఈ కొత్త ధరలు జనవరి 1 నుంచే అమల్లోకి వస్తున్నట్లు పేర్కొంది. నిర్వహణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. సంస్థతో పాటే తమ డీలర్ల మనుగడ కోసం ఈ ధరల పెంపు తప్పట్లేదని ఆడీ ఇండియా అధిపతి బల్బీర్ సింగ్ ధిల్లాన్ వెల్లడించారు. ఈ ధరల పెంపు ప్రభావం కస్టమర్లపై వీలైనంత తక్కువగా ఉండేలా చూస్తామని అన్నారు. వీటి ధరల శ్రేణి రూ. 42.77 లక్షల నుంచి రూ. 2.22 కోట్ల మధ్యలో ఉంది.

# క్రెడిట్ కార్డు వాడుతున్నారా?



ప్రస్తుతం క్రెడిట్ కార్డు వాడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. బ్యాంకులు ఈజీగా జారీ చేస్తుండడంతో చాలా మంది వినియోగిస్తున్నారు. అయితే, ఆద మరిస్తే నష్టపోవాల్సి వస్తుంది. క్రెడిట్ కార్డు వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే. కచ్చితంగా తెలుసుకోండి.

క్రెడిట్ కార్డులు వినియోగం అనేది చాలా పెరిగింది. డెబిట్ కార్డుల కన్నా క్రెడిట్ కార్డుల ట్రాన్సాక్షన్లే ఎక్కువగా నమోదవుతున్నాయి. గత అక్టోబర్‌లో రికార్డు స్థాయికి చేరినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. బ్యాంకులు ఈజీగా కార్డులను జారీ చేస్తున్నాయి. వివిధ ఆఫర్లు అందిస్తుండడంతో చాలా మంది తీసుకుంటున్నారు. అయితే వినియోగదారులు కార్డులను నిర్వహించడంలో కొన్ని తెలియని తప్పులు చేయొచ్చు. అందువల్ల క్రెడిట్ కార్డుల వాడకంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

పిన్ నంబర్: మీ క్రెడిట్ కార్డును పిన్ నంబర్‌తో సహా వేరే వారికి ఇస్తే, వారు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో కార్డు పరిమితి మేరకు ఎంతైనా కొనుగోలు చేయవచ్చు. ఏటీఎంలో డబ్బులు విత్ డ్రా చేయవచ్చు. అలాగే, దుకాణాలు, రెస్టారెంట్లలో ట్రాన్సాక్షన్లు చేసినప్పుడు కార్డు పిన్ నంబర్ మీరే ఎంటర్ చేయాలి. పిన్ నంబర్ ఎవ్వరికి చెప్పకూడదు. దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంటుంది. పాస్‌వర్డ్: ఆన్‌లైన్ లాగిన్ వివరాలు, పాస్‌వర్డులు, సీవీవీ నంబర్ వంటి సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి. ఈ డేటా బయటి వారికి తెలిస్తే కార్డు దుర్వినియోగం కావచ్చు. ఆన్‌లైన్ చెల్లింపుల కోసం పబ్లిక్ నెట్‌వర్క్‌ను ఉపయోగించొద్దు. ప్రతి 3 నుంచి 6 నెలలకు మీ క్రెడిట్ కార్డు పిన్, ఆన్‌లైన్ లాగిన్ పాస్ వర్డ్‌ను మార్చేయాలి. రోజువారీ క్రెడిట్ లిమిట్: చాలా క్రెడిట్ కార్డు సంస్థలు తమ యాప్ లేదా ఆన్‌లైన్ ప్లాట్ ఫాం ద్వారా క్రెడిట్ కార్డుపై ట్రాన్సాక్షన్ లిమిట్ నిర్ణయించుకునే అవకాశాన్ని ఇస్తాయి. దేశీయ, విదేశీ ట్రాన్సాక్షన్లను నియంత్రించడం, రోజువారీ గరిష్ఠ వ్యయ పరిమితిని సెట్ చేసుకోవడం లాంటివి చేయవచ్చు. అవసరం మేరకు మాత్రమే లిమిట్ సెట్ చేసుకుంటే జరగబోయే నష్టాన్ని కొంత వరకు నివారించుకోవచ్చు.

క్రెడిట్ స్కోరు, స్టేట్‌మెంట్ తనిఖీ: మీ క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్, క్రెడిట్ స్కోరును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. వాటిలో తప్పులుంటే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. కార్డు ద్వారా రుణాలు తీసుకున్నవారు అన్ని ఈఎంఐలు చెల్లించేస్తే, క్లియరెన్స్ సర్టిఫికేట్ తీసుకోవాలి. భవిష్యత్తులో ఇది ఉపయోగపడుతుంది. కార్డు సమాచారం: బ్యాంకు అధికారిగా లేదా కస్టమర్ కేర్ పేరుతో ఎవరైనా మీకు కాల్ చేసినప్పటికీ కార్డు వివరాలు తెలియజేయకూడదు. అవసరమైతే మీరే నేరుగా కస్టమర్ కేర్‌కు కాల్ చేయాలి. కార్డు బ్లాక్: మీ కార్డుపై మోసపూరిత ట్రాన్సాక్షన్లు జరిగితే, మీ కార్డు జారీ సంస్థను సంప్రదించి కార్డును వెంటనే బ్లాక్ చేయించాలి. మొబైల్ యాప్ లేదా ఆన్‌లైన్ ప్లాట్ ఫాం ద్వారా కూడా ఆ పని చేయొచ్చు.

# ఏఐతో ఉద్యోగాలు పోతాయా?

ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ ఎంతటి ఆందోళనలు సృష్టించిందో తెలిసిందే. ఇది వచ్చిన మొదట్లో సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచింది. ఇక పలు రంగాలకు చెందిన ఉద్యోగాలు పోతాయని కూడా వాదన వినిపించింది. అయితే.. ఈ కృత్రిమ మేధతో ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందన్న ఆందోళనల నడుమ.. స్పెయిన్‌కు చెందిన ఒక మోడల్ ఏజెన్సీ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసింది. ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. ఉద్యోగాలు పోతాయనే భయాలు చాలా మందిలో ఉన్నాయి. టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల బాస్ ఎలాన్ మస్క్ వంటి టెక్ దిగ్గజాలు కూడా ఏఐతో మానవాళికి ముప్పు పొంచి ఉందని ఎప్పటి నుంచో హెచ్చరిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కంపెనీ



సీఈఓగా.. న్యూస్ రీడర్‌గా.. ఈ కృత్రిమ మేధను చాలా సంస్థలు ప్రయోగాత్మకంగా పరిశీలించాయి కూడా. ఇప్పుడు స్పెయిన్‌కు చెందిన ది క్లూలెస్ అనే %ూ×% మోడల్ ఏజెన్సీకి చెందిన రూబెన్ క్రూజ్ అనే ఒక వ్యక్తి ఐతానా లోపెజ్ అనే ఒక ఏఐ మోడల్‌ను రూపొందించారు. ఈ మోడల్ ఇప్పుడు పలు ఉత్పత్తులకు ప్రచారం చేస్తూ నెలకు దాదాపు రూ. 3 లక్షల నుంచి రూ. 9 లక్షల వరకు సంపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ మోడల్ గురించి రూబెన్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం మోడల్స్, ఇన్‌ఫ్ల్యూయెన్సర్లతో యాడ్స్ రూపొందించేందుకు భారీగా ఖర్చు అవుతుంది. దీనితో పాటు వారితో వచ్చే క్రియేటివ్ సమస్యలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారంగానే ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేశాం. అయితే ఈ మోడల్ మాకు ఆదాయం కూడా తెచ్చిపెడుతోంది. మా ప్రకటనల్లో ఈ ఐతానాను చూసి.. చాలా మంది తమ ప్రొడక్ట్స్ ప్రచారం కోసం ఉపయోగించుకుంటున్నారు. ఇంకా.. తాము చెప్పినట్లుగానే పనిచేస్తుండటంతో ఐతానాకు కూడా డిమాండ్ పెరుగుతోంది' అని చెప్పారు. ఇక ఈ మోడల్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.24 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. చూసేందుకు అచ్చం యువతిలానే ఉండటంతో.. ఏఐ మోడల్ అని తెలియని చాలా మంది మాత్రం తమతో డేట్‌కు రావాలని ఇన్‌స్టాగ్రామ్‌లో మెసెజ్స్ పెడుతున్నారని తెలిపారు రూపెజ్. ఐతానా చేయాల్సిన యాడ్స్, ఫొటో షూట్స్‌కు సంబంధించి క్లూలెస్ టీమ్ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తుంది. దీని ఆధారంగా.. ఐతానా తన పని పూర్తి చేస్తుంది. ఇంకా.. ఐతానా వంటి మోడల్స్ భవిష్యత్తులో మరిన్ని వస్తే.. సెలబ్రిటీలు, మోడళ్లు, ఇన్‌ఫ్ల్యూయెన్సర్ల ఆదాయానికి గండి కొట్టే ప్రమాదం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వీసా లేకుండా ఆ దేశంలోకి ఎంట్రీ



ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ ఎంతటి ఆందోళనలు సృష్టించిందో తెలిసిందే. ఇది వచ్చిన మొదట్లో సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచింది. ఇక పలు రంగాలకు చెందిన ఉద్యోగాలు పోతాయని కూడా వాదన వినిపించింది. అయితే.. ఈ కృత్రిమ మేధతో ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందన్న ఆందోళనల నడుమ.. స్పెయిన్‌కు చెందిన ఒక మోడల్ ఏజెన్సీ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసింది. ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. ఉద్యోగాలు పోతాయనే భయాలు చాలా మందిలో ఉన్నాయి. టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల బాస్ ఎలాన్ మస్క్ వంటి టెక్ దిగ్గజాలు కూడా ఏఐతో మానవాళికి ముప్పు పొంచి ఉందని ఎప్పటి నుంచో హెచ్చరిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కంపెనీ సీఈఓగా.. న్యూస్ రీడర్‌గా.. ఈ కృత్రిమ మేధను చాలా సంస్థలు ప్రయోగాత్మకంగా పరిశీలించాయి కూడా. ఇప్పుడు స్పెయిన్‌కు చెందిన ది క్లూలెస్ అనే %ూ×% మోడల్ ఏజెన్సీకి చెందిన రూబెన్ క్రూజ్ అనే ఒక వ్యక్తి ఐతానా లోపెజ్ అనే ఒక ఏఐ మోడల్‌ను రూపొందించారు. ఈ మోడల్ ఇప్పుడు పలు ఉత్పత్తులకు ప్రచారం చేస్తూ నెలకు దాదాపు రూ. 3 లక్షల నుంచి రూ. 9 లక్షల వరకు సంపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ మోడల్ గురించి రూబెన్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం మోడల్స్, ఇన్‌ఫ్ల్యూయెన్సర్లతో యాడ్స్ రూపొందించేందుకు భారీగా ఖర్చు అవుతుంది. దీనితో పాటు వారితో వచ్చే క్రియేటివ్ సమస్యలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారంగానే ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేశాం. అయితే ఈ మోడల్ మాకు ఆదాయం కూడా తెచ్చిపెడుతోంది. మా ప్రకటనల్లో ఈ ఐతానాను చూసి.. చాలా మంది తమ ప్రొడక్ట్స్ ప్రచారం కోసం ఉపయోగించుకుంటున్నారు. ఇంకా.. తాము చెప్పినట్లుగానే పనిచేస్తుండటంతో ఐతానాకు కూడా డిమాండ్ పెరుగుతోంది' అని చెప్పారు. ఇక ఈ మోడల్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.24 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. చూసేందుకు అచ్చం యువతిలానే ఉండటంతో.. ఏఐ మోడల్ అని తెలియని చాలా మంది మాత్రం తమతో డేట్‌కు రావాలని ఇన్‌స్టాగ్రామ్‌లో మెసెజ్స్ పెడుతున్నారని తెలిపారు రూపెజ్. ఐతానా చేయాల్సిన యాడ్స్, ఫొటో షూట్స్‌కు సంబంధించి క్లూలెస్ టీమ్ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తుంది. దీని ఆధారంగా.. ఐతానా తన పని పూర్తి చేస్తుంది. ఇంకా.. ఐతానా వంటి మోడల్స్ భవిష్యత్తులో మరిన్ని వస్తే.. సెలబ్రిటీలు, మోడళ్లు, ఇన్‌ఫ్ల్యూయెన్సర్ల ఆదాయానికి గండి కొట్టే ప్రమాదం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# 360 డిగ్రీల్లో మొదలైన ఆపరేషన్.. పలు దిక్కుల నుంచి డ్రిల్లింగ్

ఉత్తరాఖండ్‌లోని కూలిన సిల్క్యారా సొరంగంలో చిక్కుకున్న బాధితులు.. రెండు గంటల్లో వచ్చేస్తారు.. మూడు గంటల్లోగా వచ్చేస్తారు.. రేపటిలోగా వచ్చేస్తారు.. అనే మాటలే గత రెండు వారాలుగా వింటున్నాం. నిర్దిష్టంగా ఎంతకాలం పడుతుందో మాత్రం చెప్పలేని పరిస్థితి. వారు ప్రాణాలతో వస్తారా? అనే ఆశలు బాధిత కుటుంబాల్లో అడుగంటుతున్నాయి. తమ వారికోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. లోపలి చిక్కుకున్న ఓ కార్మికుడి తల్లి.. తన కుమారుడు సొరంగంలో ఉండిపోయాడని తెలిసినప్పటి నుంచి ఇంటిలో పొయ్యి వెలిగించలేదు.

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో కూలిన సొరంగం శిథిలాల్లో చిక్కుకున్న కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలకు అడుగడునా అవాంతరాలు ఎదురవుతున్నాయి. రెండు వారాలుగా బాధితులు లోపలే ఉండిపోయారు. అన్ని సజావుగా సాగిపోతున్నాయి.. మరికొద్ది గంటల్లోనే వారంతా బయటపడతారని అనుకుంటున్న తరుణంలో ఊహించని ఆటంకంతో సహాయక చర్యలకు విఘాతం కలుగుతోంది. ఈ నేపథ్యంలో రెస్క్యూ బృందాలు కార్మికులను చేరుకోవడానికి అనేక దిశల నుంచి డ్రిల్లింగ్ చేస్తున్నాయి. ఆపరేషన్ ఆగిపోతున్నప్పుడు ఏకకాలంలో కార్మికుల శారీరక, మానసిక శ్రేయస్సును నిర్ధారించడంపై దృష్టి సారిస్తున్నారు. ఆగర్ యంత్రం బ్లేడ్లు శిథిలాల్లో చిక్కుకుపోవడంతో సోమవారం నుంచి మ్యానువల్‌గా తవ్వకాలు మొదలుపెట్టారు. మొత్తం 60 మీటర్ల లోతుకు వెళ్లాల్సి ఉండగా.. 48 మీటర్ల వరకూ సాఫీగా సాగింది. అనూహ్యంగా బ్లేడ్లు విరిగిపోయి.. డ్రిల్లింగ్ మిషన్ శిథిలాల్లో చిక్కుకుపోయింది. దీంతో మనుషుల ద్వారా సొరంగానికి సమాంతరంగా



తవ్వకాలు ప్రారంభించారు. ఢిల్లీ నుంచి ఇందుకు కోసం 11 మందితో కూడిన బృందాన్ని రప్పించారు. వీరిలో ఆరుగురు నిపుణులు కూడా ఉన్నారు. 800 మి.మీ. వెడల్పైన పైపు ద్వారా లోపలికి వెళ్లి శిథిలాలను తొలగిస్తారని రెస్క్యూ బృందం తెలిపింది. ఇద్దరు లేదా ముగ్గురు లోపలికి దిగి.. పైపుకు అడ్డుగా ఉన్న శిథిలాలను సామాగ్రి సాయంతో తొలగిస్తారు. వాటిని చక్రాల ఉండే వాహనం ద్వారా బయటకు తీసుకొస్తారు. మాన్యువల్ డ్రిల్లింగ్ చాలా శ్రమతో కూడుకున్నది. ఎలుకలు బొరియలు చేసినట్టు మైనింగ్ తవ్వకాలల్లో నైపుణ్యం కలిగిన ఈ నిపుణులు అడ్డుగా ఉన్న లోహ శిథిలాలను కూడా కత్తిరించ్గలరు. సమాంతర డ్రిల్లింగ్ ఆపరేషన్‌కు పదేపదే అడ్డంకులు ఎదురవుతున్నందున, రెస్క్యూ టీమ్‌లు నిలువు డ్రిల్లింగ్ ప్రణాళికను అమలులోకి తెచ్చాయి. ఈ ప్లాన్‌లో సొరంగం ముఖద్వారంలో 300 మీటర్ల పాయింట్ నుంచి క్షితిజ సమాంతరంగా డ్రిల్లింగ్ చేసి, ఆపై నిలువుగా 86 మీటర్ల దిగువకు డ్రిల్లింగ్ చేస్తారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ చీఫ్ హర్పాల్ సింగ్ మాట్లాడుతూ.. 31 మీటర్ల డ్రిల్లింగ్ పూర్తయిందని చెప్పారు. నిలువు డ్రిల్లింగ్ పద్ధతిలో ఒక పెద్ద సవాలు ఏమిటంటే, క్రస్ట్ లేదా టన్నెల్ పైకప్పు ద్వారా డ్రిల్ చేయడం. రెస్క్యూ టీమ్‌లు క్రస్ట్‌కు చేరుకున్న తర్వాత కొద్ది దూరం వరకు అడ్డంగా డ్రిల్ చేసి, ఆపై దాని కింద చిక్కుకున్న కార్మికులకు గాయాలు కాకుండా దాని ద్వారా డ్రిల్ చేయాలని ప్లాన్ చేస్తారు. ఆదివారం నుంచే నిలువు డ్రిల్లింగ్‌ను సట్లెజ్ జల్ విద్యుత్ నిగమ్ నిపుణులు చేపట్టారు. రెస్క్యూ బృందాలు బార్కోట్ నుంచి సొరంగం మరొక చివరలో చిక్కుకున్న కార్మికులను చేరుకోవడానికి ఆపరేషన్ ప్రారంభించాయి. అయితే ఇది చాలా కాలం పట్టే పద్ధతి. దాదాపు 480 మీటర్ల దూరం డ్రిల్ చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా నాలుగు పేలుళ్లు జరిగాయి. ఇప్పటి వరకు కేవలం 10 మీటర్లు మాత్రమే పూడ్చారు. సొరంగం ఎడమ వైపున మినీ టన్నెల్ నిర్మించాలనేది మరొక ప్రణాళిక. ఈ మినీ టన్నెల్ సిల్క్యారా టన్నెల్‌కు లంబంగా ఉంటుంది. విశ్వసనీయ మూలాల ప్రకారం.. ఈ టన్నెల్ 180 మీటర్ల పొడవు ఉంటుంది. నిర్మాణానికి 10 నుంచి 15 రోజులు పడుతుంది. దీనికి సంబంధించిన పనులు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి.

# భారత రాయబారిపై దాడికి యత్నించిన ఖలీస్థానీలు..

విదేశాల్లో ముఖ్యంగా కెనడా, అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లోని ఖలీస్థానీ మద్దతుదారులు రెచ్చిపోతున్నారు. భారత రాయబార కార్యాల యాలు,సిబ్బంది, హిందూ ఆలయాలను టార్గెట్ చేసుకున్న ఘటనలు జరుగుతున్నాయి. తాజాగా, సిక్కు మత ప్రబోధకుడు గురు నానక్ జన్మదినం గురు పూరబ్ సందర్భంగా అమెరికాలోని భారత రాయబారి.. అక్కడ ఓ గురుద్వారాను సందర్శించారు. ఈ సమయంలో ఆయనకు ఊహించని అనుభవం ఎదురయ్యింది. అక్కడ ఖలీస్థాన్ మద్దతుదారులు ఆయనను చుట్టిముట్టి.. సంధుపై దాడికి ప్రయత్నించారు.

అమెరికాలో ఖలీస్థానీ మద్దతుదారులు మరోసారి రెచ్చిపోయారు. న్యూయార్క్ గురుద్వారా వద్ద భారత రాయబారి తరంజిత్ సింగ్ సంధుపై దాడికి తెగబడ్డారు. గురునానక్ జయంతిని పురస్కరించుకుని లాంగ్ ఐలాండ్‌లోని హిక్స్‌విల్లే గురుద్వారాను తరంజిత్ సింగ్ సందర్శించారు. ఈ సమయంలో ఖలీస్థానీ నిరసనకారులు ఆయనను చుట్టుముట్టి భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు ప్రారంభించారు. కెనడాలో హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు పథకం పన్నారని.. గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. సంధు, ఖలిస్థానీ నిరసనకారుల మధ్య జరిగిన



వాగ్వాదానికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. తాను సేవ (సేవ) కోసం గురుద్వారాను సందర్శించినట్టు నిరసనకారులకు రాయబారి చెప్పడంతో వీడియో ప్రారంభమవుతుంది. ఒక నిరసనకారుడు పంజాబీలో.. 'హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు నువ్వే బాధ్యుడివి. పన్నూన్‌ను చంపడానికి కుట్ర చేశారు' అని అరవడం వినిపిస్తోంది. అక్కడున్న మరికొందరు పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. సంధును వెంబడించిన నిరసనకారులు.. 'ఎందుకు సమాధానం చెప్పరు?' అని అడగడం వినబడుతోంది. ఖలిస్థాన్ రిఫరెండం విఫలం, గురుపత్వంత్ హత్యకు కుట్రలో భారత పాత్ర గురించి నిరాధారమైన ప్రశ్నలతో తరంజిత్ సింగ్ సంధును ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించారు. హిక్స్‌విల్లే గురుద్వారా ద్వారా వద్ద ఖలిస్థాన్ మద్దతుదారుల నిరసనలో హిమ్మత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు.

కాగా, ఈ ఘటన గురించి ప్రస్తావించకుండానే తరంజిత్ సింగ్ సంధూ.. తాను హిక్స్‌విల్లే గురుద్వారాను సందర్శించినట్టు ట్వీట్ చేయడం గమనార్హం. 'లాంగ్ ఐలాండ్‌లోని గురునానక్ దర్బార్‌లో జరుపుకున్న గురుపూరబ్ వేడుకల్లో ఆఫ్ఘనిస్థాన్ సహా స్థానిక సంగత్‌లో చేరడం సంతోషంగా ఉంది.. గురునానక్ కీర్తనలు పాడి.. నానక్ బోధించిన ఐక్యత, సమానత్వం శాశ్వతమైన సందేశం గురించి మాట్లాడారు.. వేడుకల్లో పాల్గొన్న అందరూ ఆశీర్వాదాలను కోరుకున్నారు' అని పేర్కొన్నారు.

కాగా, గత జూన్ 8న కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలో ఖలీస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపారు. ఈ హత్య జరిగిన రెండు నెలల తర్వాత కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో.. నిజ్జర్ హత్యలో భారతీయ ఏజెంట్ల పాత్ర ఉందని ఆరోపించడం ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన వివాదానికి దారితీసింది. ఈ ఆరోపణలను కొట్టిపారేసిన భారత్.. కెనడా ప్రధాని వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టింది. తాము దర్యాప్తును తోసిపుచ్చడం లేదని,కెనడా తన ఆరోపణలకు మద్దతు ఇచ్చే సాక్ష్యాలను అందించాలని డిమాండ్ చేసింది. ఇటీవల, అమెరికాలో సిఖ్ ఫర్ జస్టిస్ చీఫ్ గురుపత్వంత్ సింగ్ హత్య కుట్రను ఎఫ్‌బీఐ అధికారులు భగ్నం చేశారు.

# పిల్లల్ని ఇలా పెంచితే.. బెస్ట్ పేరెంట్స్ మీరే







పిల్లల పెంపకం సులభమైన విషయం కాదు. పిల్లల భవిష్యత్తు గురించిన చాలా విషయాలు తల్లిదండ్రుల ఆలోచనలు, ఆచరణ, పెంపకంపైనే ఆధారపడి ఉంటాయి. తల్లిదండ్రులు పిల్లల్ని.. సరైన దారిలో నడిపించడంతో పాటు.. వారిని బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాలి. పిల్లల మంచిగా పెంచడానికి ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఫ్రెండ్లీగా ఉండండి.. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలతో ఫ్రెండ్లీగా ఉండరు. వాళ్లమీద యజమాయిషీ చేయిస్తూ ఉంటారు. తల్లిదండ్రులు, పిల్లల మధ్య స్నేహపూర్వకమైన వాతావరణం ఉండదు. కొంతమంది పిల్లలు వాళ్ల సమస్య గురించి చెప్పినా కసురుకుంటూ ఉంటారు. దీంతో చిన్నారులు వారి మనసులోని భావాలను తల్లిదండ్రులతో పంచుకోవడానికి ఇష్టపడరు. ఇలాంటి వాతావరణం కుటుంబ సభ్యుల మధ్య ఉండటం అంత మంచిది కాదు. అందుకే ఇంట్లో ఎప్పుడూ స్నేహపూర్వకమైన, సరదాలతో కూడిన వాతావరణం ఉండేలా తల్లిదండ్రులు చూసుకోవాలి. అలాగని పూర్తిగా వారికి స్వేచ్ఛనివ్వమని కాదు. వారికి స్నేహహస్తాన్ని అందిస్తూనే.. తప్పు చేస్తున్నప్పుడల్లా హెచ్చరిస్తుండాలి.

అరవొద్దు.. పిల్లలకు కొన్నిసార్లు చిన్న చిన్న పనులు చేయమని చెప్తుంటాం. వారు ఆ పనులు చేయకపోతే తిట్టడం, కొట్టడం, అరవడం చేస్తే పిల్లలు ఇంకా మొండిగా తయారవుతారు. ఆప్యాయంగా దగ్గరకి పిలుచుకుని చెప్తే పిల్లలు మాట వింటారు. వేరేవాళ్లతో పోల్చవద్దు.. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను వేరే పిల్లలతో పోలుస్తారు. ఇలా చేస్తే.. వాళ్లు నెగటివ్‌గా ఎఫెక్ట్ అవుతుంటారు. మీ పిల్లల్లో ఉన్న ప్రత్యేక లక్షణాలను తెలుసుకోండి. వాటిని మెరుగుపరచడానికి కావలసిన తోడ్పాటు అందించండి. ఇతరులతో పోల్చకండి. మీ పిల్లలు అందరికంటే ప్రత్యేకమైన వారిని గుర్తించండి. ఒత్తిడి పెట్టవద్దు.. కొందరు తల్లిదండ్రుల వారి పిల్లలపై లక్ష్యాలు, ఆశయాలను బలవంతంగా రుద్దుతుంటారు. ఇలాంటి వాతావరణంలో పెరిగే చిన్నారులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతుంటారు. ఫలితంగా వారు చేయాలనుకున్న వాటిని చేయలేకపోతుంటారు. అంతేకాదు.. ఒత్తిడి కారణంగా వాళ్లలో క్రియేటివిటీ పోతుంది. వాళ్ల ఆసక్తిని గుర్తించి, వారిని ఎంకరేజ్ చేయాలి.

# మీ కళ్లు బాగా కనిపిస్తాయ్..!

మనిషికి కంటిచూపు చాలా ముఖ్యమని మనకు తెలుసు. కానీ, డిజిటల్ జనరేషన్‌లో దృష్టి సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. వయస్సు మీద పడే కొద్దీ.. రావాల్సిన ఇబ్బందులు చిన్నవయస్సు లోనే వచ్చేస్తున్నాయ్. దేశంలో ప్రతి వందమంది చిన్నారుల్లో ఇద్దరి నుంచి ఐదుగురి వరకు కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు, గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణాల్లోనే వీరి సంఖ్య ఎక్కువగా ఓ సర్వేలో తేలింది. ఈ ప్రపంచ దృష్టి దినోత్సవం.. ప్రతి ఏడాది అక్టోబర్ రెండో గురువారం నాడు దృష్టి దినోత్సవం నిర్వహిస్తుం టారు. కంటి ఆరోగ్యం, దృష్టి సంరక్షణపపపై అవగాహన పెంచ డానికి ఇది జరుపుతారు. ఈ నేపథ్యంలో.. కంటి ఆరోగ్యానికి హాని చేసే అలవాట్లు, కంటిని సంరక్షించే అలవాట్ల గురించి ఈ స్టోరీలో చూద్దాం.

ఆరోగ్యకరమైన ఆహారం.. కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి పోషకాలు పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా విటమిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలు తీసుకోండి. ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత, కంటిశుక్లం వంటి అనారోగ్యాల ముప్పును తగ్గించడానికి సహాయపడుతుంది.

ప్రశాంతంగా నిద్రపోండి.. కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. నిద్రను నిర్లక్ష్యం చేస్తే.. కళ్లు పొడిబారడం, కంటి సమస్యలు, దృష్టి సమస్యలు ఎదురవుతాయి.

రెగ్యులర్ కంటి పరీక్షలు చేయించుకోండి.. మీ కళ్లను ఆరునెలలకు, ఏడాదికి ఒకసారైన వైద్య పరీక్షలు చేయించుకోవాలి. దీంతో కంటి సమస్యలు, దృష్టి సమస్యలను ముందుగానే గుర్తించచ్చు.

సరిపడా నీళ్లు తాగండి..కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, సరిపడా నీళ్లు తాగడం చాలా ముఖ్యం. హైడ్రేట్‌గా ఉండే.. కళ్లు పొడిబారవు, కంటి లూబ్రికేషన్‌ను మెయింటేన్ చేయవచ్చు. మీ కళ్లను రక్షించుకోవడానికి రోజుకు.. కనీసం 8 గ్లాసుల నీళ్లు తాగాలి.

సన్‌గ్లాసెస్ పెట్టుకోండి.. బయటకు వెళ్లినప్పుడు మీ కళ్లను యూవీ కిరణాల నుంచి సంరక్షించుకోవడానికి.. సన్ గ్లాసెస్ పెట్టుకోండి. తద్వారా, సూర్యరశ్మి వలన కలిగే కంటిశుక్లం, కంటి సమస్యల ముప్పును తగ్గిస్తుంది.

స్క్రీన్‌కు బ్రేక్ ఇవ్వండి.. ఎక్కువసేపు స్క్రీన్‌లను చూస్తూ ఉండటం వలన డిజిటల్ కంటి ఒత్తిడి, కళ్లు పొడిబారడం, దృష్టి సమస్యలకు కారణమవుతుంది. మీ కళ్లకు విశ్రాంతి ఇవ్వడానికి డిజిటల్ స్క్రీన్‌లకు కొంత బ్రేక్ ఇవ్వండి.

పరిశుభ్రత పాటించండి.. మురికి చేతులతో మీ కళ్లను తాకవద్దు. అపరిశుభ్రంగా ఉన్న చేతులతో కళ్లు తాగితే కంటి ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది.











వీటికి దూరంగా ఉండండి.. స్మోకింగ్‌కు దూరంగా ఉండండి.. స్మోకింగ్ కంటిశుక్లం, మచ్చల క్షీణత, కంటి సమస్యల ముప్పు పెంచుతుంది. ధూమపానం.. కళ్లను పొడిబారేలా చేస్తుంది. కంటి ఆరోగ్యానికి హాని చేస్తుంది.

కళ్లను రుద్దొద్దు.. తరచుగా కళ్లను రుద్దడం వల్ల చికాకు, మంట వంటి సమస్యలు ఎదురవుతాయి. దీని కారణంగా.. కార్నియాకు హాని కలిగే ప్రమాదం ఉంది. కళ్లను తరచూ రద్దితే.. కళ్లు పొడిబారడం, కండ్లకలక, కంటి సమస్యలను తీవ్రతరం చేస్తుంది.

కాంటాక్ట్ లెన్స్ పరిశుభ్రత పాటించకపోతే.. కాంటాక్ట్ లెన్స్‌లను సరిగ్గా శుభ్రం చేయకపోవడం, వాటిని జాగ్రత్తగా చూసుకోవడం వల్ల కంటి ఇన్ఫెక్షన్‌లు, కార్నియల్ అల్సర్‌లు, మీ కంటి చూపును దెబ్బ తీసే ప్రమాదం ఉంది.

లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే.. అస్పష్టమైన దృష్టి, కంటి నొప్పి, దృష్టిలో ఆకస్మిక మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే.. అవసరమైన వైద్య సంరక్షణను ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది. ఇది మీ కంటి అనారోగ్యాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది.

స్క్రీన్ టైమ్ ఎక్కువ వద్దు.. కంప్యూటర్‌లు, ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి డిజిటల్ స్క్రీన్‌లు ఎక్కువగా చూస్తే.. కంటి ఒత్తడి, కళ్లు పొడిబారడం, దృష్టి సమస్యలు ఎదరవుతాయి. మీ కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికి.. వాటికి దూరంగా ఉండటం మేలు.

# ఇంట్లో ఫ్యాన్‌ని ఈజీగా ఇలా క్లీన్ చేయండి..







మనం ఇంటి ఎంత క్లీన్ చేసినా ఫ్యాన్‌ని క్లీన్ చేయడం మర్చిపోతుంది. దీని వల్ల ఫ్యాన్‌కి దుమ్ము, ధూళితో నిండి ఉంటుంది. అలాంటప్పుడు ఏం చేయాలంటే..


చాలా మంది ఇళ్లలో నేల బానే ఉంటుంది. ఫ్యాన్ మాత్రమే దుమ్ము పట్టి ఉంటుంది. అయితే,ఫ్యాన్‌ని కచ్చితంగా క్లీన్ చేయాలి. లేకపోతే ఇంట్లోనే మొత్తం దుమ్ము పడుతుంది. అలా కాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. నెలకోసారి క్లీనింగ్.. మనం ప్రతిరోజు ఇంటిని క్లీన్ చేస్తాం. అయితే, వారానికి ఓసారైనా దుప్పట్లని క్లీన్ చేస్తారు. ఫ్యాన్స్‌ని మాత్రం మర్చిపోతారు. అలా కాకుండా కనీసం నెలకోసారైనా ఫ్యాన్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల పట్టిన దుమ్ము పోతుంది. చక్కగా కనిపిస్తుంది. చీపురుతోనే.. అందరూ కూడా రోజు ఇంటిని ఊడుస్తారు. అయితే, వారానికి ఓ సారైనా అదే చీపురుతో దుమ్ముని దుల పండి. ప్రతి రూమ్‌ని క్లీన్ చేసినప్పుడు ఇలా ఫ్యాన్‌ని కూడా క్లీన్ చేయండి. ఇంటి పై కప్పు క్లీన్ చేయడం.. అందరరూ ఇంటిని క్లీన్ చేస్తారు. కానీ, పైకప్పుని క్లీన్ చేయరు. దీని వల్ల ఫ్యాన్‌పై కూడా దుమ్ము పేరుకుపోతుంది. అలా కాకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు పై కప్పుని క్లీన్ చేయండి. కర్టెన్స్ వాడడం.. అయితే, ముందుగా ఇంట్లోకి దుమ్ము రాకుండా చూడండి. దీని వల్ల ఫ్యాన్స్‌పై త్వరగా దుమ్ము పడుతుంది. ముఖ్యంగా, మెయిన్ డోర్, కిటికీలు, తలుపులు మూసి ఉంచండి. వీలు కాకపోతే కర్టెన్స్ వాడండి. దీని వల్ల ఇంట్లోకి దుమ్ము రాకుండా ఉంటుంది. నీటితో తుడవడం.. దుమ్ము మొత్తం దులిపాక ఓ సారి తడిగుడ్డతో తుడవడం, నీరు చల్లి తుడవండి. ఆ తర్వాత పూర్తిగా ఆరిపోయేలా చూడండి. కొద్దిగా కూడా నీరు ఉండొద్దు. అదే విధంగా, తుడిచేటప్పుడు ముందుగా పవర్ ఆఫ్ చేస్తే మంచిదని గుర్తుపెట్టుకోండి.

# కొబ్బరి పాలలో కలిపి జుట్టుకి అప్లై చేస్తే పొడుగ్గా పెరుగుతుంది









కొబ్బరి పాలలో ఈ రెండు కలిపి జుట్టుకి అప్లై చేస్తే పొడుగ్గా పెరుగుతుంది. కొబ్బరి పాలలో ఎన్నో హెల్తీ, బ్యూటీ బెనిఫిట్స్ దాగి ఉన్నాయి. కూరల్లో కొబ్బరిపాలు వేసి వండుతారు. చర్మ ఆరోగ్యానికి, జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో కొబ్బరి పాలని వాడొచ్చు. కొబ్బరిపాల వల్ల వివిధ ప్రయోజనాలను, చర్మ సంరక్షణకు ఎలా వాడాలో చూద్దాం. కొబ్బరిపాలతో ప్రయోజనాలు.. కొబ్బరి పాలలో ఉండే లారిక్ యాసిడ్ గుండె ఆరోగ్యానికి మంచిది. కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో సాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సాయపడుతుంది. ఆహారంతో పాటు కూరల్లో కొబ్బరి పాలని చేర్చుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపరచడంలో సాయపడతాయి. ఇది ఎసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యల్ని తగ్గించంలో సాయపడుతుంది. చర్మానికి.. చర్మాన్ని క్లీన్ చేయడంలో రెండు టీ స్పూన్ల చిక్కటి కొబ్బరి పాలని తీసుకోండి. దీంట్లో శుభ్రమైన గుడ్డని ముంచి ముఖానికి రాయండి. దీని వల్ల చర్మంలోని మురికి, జిడ్డు పోతుంది. అదే విధంగా, కొబ్బరిపాలు, తేనె, గుడ్డు మూడింటిని కలిపి ఫేస్ మాస్క్ వేసుకోవచ్చు. దీని వల్ల చర్మం తేమగా, మృదువుగా తయారవుతుంది. హైడ్రేషన్.. చర్మం తేమని నిలుపుకోవడంలో సాయపడుతుంది. కొబ్బరిపాలు చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచుతాయి. ఇది చర్మ తేమని కోల్పోకుండా చేస్తుంది. చర్మం పొడిబారకుండా, ముడతలు లేకుండా మంచి చర్మాన్ని పొందడానికి సాయపడుతుంది. అలాగే, ఇది చర్మం స్థాయిని బ్యాలెన్స్ సాయపడుతుంది. ఇది చర్మాన్ని బ్యాక్టీరియాతో పాటు ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. చర్మానికి మంచి గ్లో రావడానికి కొబ్బరిపాలు బాగా ఉపయోగపడతాయి. ఇందులో ఉండే విటమిన్ సి, విటమిన్ ఇ చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. ఇది చర్మంపై నల్ల మచ్చలు, మడతలు తగ్గించడానికి సాయపడుతుంది. కొబ్బరి పాలతో బ్యూటీ బెనిఫిట్స్.. కొబ్బరిపాలను మనం బ్యూటీని పెంచుకోవడంలో కూడా వాడుకోవచ్చు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, పోషకాలు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇది స్కిన్ బ్యూటీ, ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో చాలా సాయపడుతుంది. కొబ్బరిపాలను క్రమం తప్పకుండా, కనీసం వారానికి ఓసారి వాడే వారికి బ్యూటీ బెనిఫిట్స్ అందుతాయి. ఎముకల ఆరోగ్యం.. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగ్గా చేయడంలో కూడా కొబ్బరి పాలు బాగా ఉపయోగపడతాయి. కొబ్బరి పాలలో ఉండే కాల్షియం ఎముకలు, దంతాల ఆరోగ్యానికి సాయపడుతుంది. ఇది బోలు ఎముకల సమస్యని తగ్గించడంలో సాయపడు తుంది. అదే విధంగా, కొబ్బరిపాలు శరీరంలో మంటను తగ్గించడంలో సాయపడు తుంది. కొబ్బరి పాలలో యాంటీ ఆక్సిడెంట్స్ మంటను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్, రుమాటాయిడ్ ఆర్థరైటి స్ వంటి పరిస్థితులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. కొబ్బరిపాలలో ఉండే విటమిన్లు, మినరల్స్ ఇమ్యూనిటీని బలంగా చేస్తా యి. ఇది ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా శరీరాన్ని కాపాడుతుంది. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడేందుకు కొబ్బరిపాలు, గుడ్డు, పెరుగు కలిపి హెయిర్ మాస్క్ తయారు చేయండి. దీనివల్ల జుట్టుకి పోషణ అందుతుంది. తేమగా ఉంటుంది. వారా నికి ఓ సారి అప్లై చేస్తే మంచిది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగు పరచడం లో సాయపడుతుంది.

# ఇలా స్టౌ బర్నర్స్ క్లీన్ చేస్తే మంట పెద్దగా వస్తుంది..

స్టౌ మురికిగా ఉంటే చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది. వంటలు చేసినప్పుడు నూనె పడి జిడ్డుగా మారుతుంది. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించి కొత్తగా మెరిపించొచ్చు. అవేంటో చూద్దాం. కిచెన్‌లో ఉండే ముఖ్య వస్తువుల్లో స్టౌ ఒకటి. స్టౌ ఒక్కదాన్ని నీట్‌గా ఉంచితే కిచెన్ మొత్తం క్లీన్‌గా అనిపిస్తుంది. అందుకే ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. కానీ, ఎంత క్లీన్ చేసినా కొన్ని సార్లు స్టౌ జిడ్డుగా ఉంటుంది. అలాంటప్పుడు స్టౌని నీట్‌గా ఎలా క్లీన్ చేయాలో ఇప్పుడు చూద్దాం..కావాల్సిన వస్తువులు..

సబ్బు నీరు, పాత గుడ్డ లేదా స్పాంజ్... ముందుగా స్టౌ పై ఉండే బర్నర్స్, ప్లేట్స్ తీయండి. మూలల్లో ఏవైనా అవశేషాలు ఉంటే క్లీన్ చేయండి. అయితే ఎక్కువగా స్క్రబ్ చేయడానికి గీస్తే మరకలు, గీతలు పడతాయి. కాబట్టి, సోప్ వేసి కాసేపు నానబెట్టండి.

అయితే క్లీన్ చేసేటప్పుడు బర్నర్స్ హెూల్స్ మూసిపోకుండా చూడండి. ఒకవేళ మూసి పోతే బ్రష్‌తో క్లీన్ చేయడం మంచిది. ఎందుకంటే బర్నర్స్ క్లీన్ చేయకపోతే మంట సరిగ్గా రాకపోవడమే కాదు, ప్రమాదం కూడా.

బర్నర్స్ క్లీన్ చేయడం.. ఇక బర్నర్స్ క్లీన్ చేయడంలో అమ్మోనియా బాగా పనిచేస్తుంది. అందుకోసం అమ్మోనియా కొని ఓ జిప్‌లాక్ బ్యాగ్‌లో రాత్రిపూట బర్నర్స్ అందులో ఉంచి మరుసటి రోజు క్లీన్ చేస్తే బర్నర్స్ బాగా క్లీన్ అవుతాయి.

ఇక స్పాంజిని సోప్ వాటర్‌లో ముంచి స్టౌ ని రాయండి. స్పాంజితో రుద్దండి. ఇలా చేయడం వల్ల నూనె మరకలు, జిడ్డు మరకలు పోతాయి. ఇలా పూర్తి మరకలు పోయాయనుకోగానే మరో స్పాంజి, తడి గుడ్డతో నీట్‌గా తుడవండి. ఇలా చేస్తే చాలు స్టౌ నీట్‌గా అయిపోతుంది. అయితే, ఎక్కువ రోజులు గ్యాస్‌ని క్లీన్ చేయకుండా ఉండొద్దు. కనీసం వారానికి ఓ సారైనా, పది రోజులకి ఓసారైనా క్లీన్ చేయాలి. లేకపోతే ఎక్కువ రోజులు అలానే ఉంటే మరకలు మొండిగా మారి అస్సలు వదలవు. కాబట్టి, ఎప్పటికప్పుడు గ్యాస్‌ని నీట్‌గా క్లీన్ చేయండి.







# అమ్మాయిల దగ్గర కచ్చితంగా ఉండాల్సిన డ్రెస్సెస్ ఇవే..









ఏ అకేషన్ అయినా.. ట్రెండీగా కనిపించాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. ఈ టిప్స్‌తో ఫ్యాషన్‌గా కూడా కనిపిస్తారు. మరి ఆ టిప్స్ ఏంటో తెలుసుకోండి. అమ్మాయిల దగ్గర కచ్చితంగా ఉండాల్సిన డ్రెస్సెస్ ఇవే..

సందర్భాన్ని బట్టి డ్రెసెస్ ఎంచుకోవడం కాస్తా కష్టమైన పనే. ఒక్కో సందర్భాన్ని బట్టి. ఒక్కో డ్రెస్ సెలక్ట్ చేసుకోవాలి. డేట్ నైట్, ట్రిప్స్, ఫంక్షన్స్ ఇలా ఎన్నో సందర్భాలు ఉంటాయి. వాటన్నింటికీ ఒకటే డ్రెస్ వేసుకెళ్ళలేం. సో.. అకేషన్‌ని బట్టి, డ్రెస్సెస్ వేసుకోండి. అందుకోసం కొన్ని ఫ్యాషన్ మెళకువలు పాటించాలి. కొన్ని డ్రెస్సెస్ వార్డ్‌రోబ్‌లో కచ్చితంగా ఉండాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

క్యాజువల్ వేర్.. క్యాజువల్ షర్ట్, టాప్, ట్యూనిక్‌తో మ్యాచింగ్ ప్యాంట్స్ కూడా వేసుకోవచ్చు. వీటికి లూజ్‌గా ఉండే షర్ట్స్ బెస్ట్ కాంబినేషన్. వీటి వల్ల మీరు ఫ్యాషన్‌గా కనిపించడమే కాకుండా, కంఫర్ట్‌గా కూడా ఫీల్ అవుతారు. టీ షర్ట్స్, షార్ట్స్ వీటిని ఏ టైమ్‌లో అయినా హ్యాపీగా వేసుకోవచ్చు టీ షర్ట్స్, షార్ట్స్ కంఫర్ట్‌తో పాటు స్టైలిష్ లుక్‌ని కూడా అందిస్తాయి. డెనిమ్ షార్ట్స్, కలర్ ఫుల్ టీ షర్ట్స్ ఇప్పుడు ఫుల్ ట్రెండింగ్‌లో ఉన్నాయి.

మ్యాక్సీ డ్రెస్సెస్.. మ్యాక్సీ డ్రెస్సెస్ కూడా చాలా కంఫర్ట్ డ్రెస్సెస్ అని చెప్పొచ్చు. షాపింగ్, ట్రిప్‌కి వెళ్ళినప్పుడు వీటిని హ్యాపీగా వేసుకోవచ్చు. ఈ డ్రెస్సెస్ స్లీవ్ లెస్ అయినా, స్ట్రాప్ లెస్ అయినా, స్లీవ్స్ అయితే చాలా కంఫర్ట్‌గా ఉంటాయి. ఇవి నార్మల్ జ్యువెలరీతో చాలా బాగా సెట్ అయిపోతాయి.

సన్ డ్రెస్సెస్.. ఇవి ఈజీగా, స్టైలిష్‌గా కూడా ఉంటాయి. ఇలా ప్రింటెడ్ స్లీవ్ డ్రెస్సెస్. వేడిగా ఉన్నప్పుడు హ్యాపీగా వేసుకోవచ్చు. ఇందులో ఫుల్ లెంథ్, నీ లెంథ్, మోకాళ్ళ కిందకి ఇలా చాలా రకాల్లో ఉంటాయి. ఇవి ఇప్పుడు ఫుల్ ట్రెండింగ్ డ్రెస్సెస్ అని చెప్పొచ్చు.

జంప్ సూట్..ఇవి సాధారణ బట్టలే. అయితే, మాల్‌కి వెళ్ళడం, సినిమాలు, బయటకి వెళ్ళినప్పుడు వీటిని వేసుకోవచ్చు. డెనిమ్ జంప్ సూట్ బావుంటుంది. వీటికి లైట్ వెయిట్ జ్యూవెలరీ, నార్మల్ ఫుట్ వేర్ చాలా బావుంటుంది. అంతేకాకుండా, వీటిని మీ కలర్‌కి నప్పేవి సెలక్ట్ చేసుకోండి.









# 15 రోజుల్లో కొట్టేయ్యాలి!

అంటే ఈ రెండు సినిమాలకి ఉన్న టైం కేవలం 15 రోజులు మాత్రమే. 15 రోజుల్లో సినిమా బ్రేక్ ఈవెన్ అవ్వాలి, లాభాలు రావాలి అంటే కష్టమే. టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర డిసెంబర్ నెలలో యానిమల్, ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్, హాయ్ నాన్న సలార్ వంటి సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. వీటిలో నితిన్, నాని సినిమాలకు మిగతా సినిమాలతో ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే 'యానిమల్' హైప్ తో హాయ్ నాన్న, ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమాలకు ఆడియన్స్ లో పెద్దగా ఆదరణ కనిపించడం లేదు. ఈ రెండు సినిమాల ప్రమోషనల్ కంటెంట్ బాగానే ఉన్నా సినీ లవర్స్ అంతా 'యానిమల్' కోసమే ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. ఎప్పుడైతే 'యానిమల్' మూవీ ట్రైలర్ రిలీజ్ అయిందో అప్పటినుంచి ఇండస్ట్రీ వర్గాలతో పాటు ప్రేక్షకుల్లో ఈ సినిమా గురించే డిస్కషన్ జరుగుతోంది. దానికి తోడు మూవీ టీం కూడా మరింత హైప్ పెంచేందుకు వరుస ఇంటర్వ్యూస్ ప్లాన్ చేస్తున్నారు. దాంతో 'యానిమల్' కి ఉన్న క్రేజ్ నితిన్, నాని సినిమాలకు లేకుండా పోయింది. మరోవైపు డిసెంబర్ 1న 'యానిమల్' రిలీజ్ అవుతుంది. సినిమాపై ఉన్న హైప్ చూస్తుంటే సుమారు రెండు వారాలైన థియేటర్స్ లో రచ్చ చేయడం గ్యారెంటీ. దీని తర్వాత రిలీజ్ అవుతున్న ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్, హాయ్ నాన్న సినిమాల కలెక్షన్స్ పై యానిమల్ ఖచ్చితంగా ప్రభావం చూపించే అవకాశం ఉంది. అంతేకాదు డిసెంబర్ 22న మోస్ట్ అవైటెడ్ మూవీ సలార్ థియేటర్స్ లోకి రాబోతోంది. సలార్ వస్తే థియేటర్లో ఎన్ని సినిమాలు ఉన్నా ఆడియన్స్ పట్టించుకోరు. దీని ప్రకారం చూస్తే ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్, హాయ్ నాన్న వచ్చిన 15 రోజులకే సలార్ థియేటర్స్ లో సందడి చేయనుంది. అంటే ఈ రెండు సినిమాలకి ఉన్న టైం కేవలం 15 రోజులు మాత్రమే. 15 రోజుల్లో సినిమా బ్రేక్ ఈవెన్ అవ్వాలి, లాభాలు రావాలి అంటే కష్టమే. కాబట్టి ఈ రెండు సినిమాల్లో ఏదో ఏదో ఒకటి వచ్చే ఏడాదికి షిఫ్ట్ అయితే బాగుంటుందనేది సినీ విశ్లేషకుల అభిప్రాయం. నిజానికి సలార్ ఎఫెక్ట్ తో డిసెంబర్లో రావలసిన చాలా సినిమాలు సంక్రాంతికి పోస్ట్ పోన్ అయ్యాయి. ఇప్పటికే ఈ రెండు సినిమాల సెన్సార్ కార్యక్రమాలు పూర్తయిపోయాయి. ప్రమోషన్స్ కూడా ఫుల్ స్వింగ్ లో ఉన్నాయి. కాబట్టి రిలీజ్ పోస్ట్ పోన్ అయ్యే ఛాన్స్ లేదు.

# ఎనర్జిటిక్ స్టార్‌తో మాలీవుడ్ మేకర్!

ఈ నేపథ్యంలో నెక్స్ట్ ప్రాజెక్ట్ కోసం ఏకంగా మాలీవుడ్ డైరెక్టర్ నే దించేందుకు సన్నాహాలుచేస్తున్నట్లు తెలుస్తోంది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ కి ఇప్పుడు ఓ హిట్ అవసరం. ఇటీవల రిలీజ్ అయన 'స్కంద' భారీ అంచనాలతో రిలీజ్ అయిన వైఫల్యం ఎదురైంది. దీంతో రామ్ అంచనాలన్నీ తల్లకిందులయ్యాయి. రామ్ నుంచి ఇది ఏమాత్రం ఊహించనది. దీంతో అభిమానులు తీవ్ర నిరుత్సాహంలో పడ్డారు 'ఇస్మార్ట్ శంకర్' బౌన్స్ బ్యాక్ అయినా దాన్ని కొనసాగించలేకపోయాడు అన్న విమర్శలొస్తున్నాయి. ఇప్పుడు వాటన్నింటికి 'డబుల్ ఇస్మార్ట్' తో చెక్ పెట్టాలని చూస్తున్నాడు. అటు పూరి జగన్నాథ్ అండ్ కో కూడా బ్యాడ్ ఫేజ్ లోనే ఉంది. ఇలా సక్సెస్ అనివార్యమైన జోడీ కలిసి ఈ సినిమాకి పని చేస్తుండటంతో! హిట్ కొడతారు అన్న ధీమా అభిమానుల్లో బలంగా ఉంది.



అయినా రామ్ మాత్రం అలెర్ట్ గానే ఉన్నాడు. దీంతో తదుపరి కథలు.. దర్శకుల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో నెక్స్ట్ ప్రాజెక్ట్ కోసం ఏకంగా మాలీవుడ్ డైరెక్టర్ నే దించేందుకు సన్నాహాలుచేస్తున్నట్లు తెలుస్తోంది. 'దృశ్యం'తో పాన్ ఇండియాలో ఫేమస్ అయిన జీతూ జోసెఫ్ తో రామ్ ఓ సినిమా చేసేలా ఒప్పందం చేసుకున్నట్లు వినిపిస్తుంది. చాలా కాలంగా ఇద్దరి మధ్య చర్చలు జరుగుతున్నాయట. అవన్నీ ఓ కొలిక్కి రావడంతో సినిమా చేద్దామని నిర్ణయించుకున్నారుట. ఈ సినిమా ని జీతు జోసెఫ్ తనలో కొత్త స్టైల్ ని పరిచయం చేయబోతున్నాడు. 'దృశ్యం' చిత్రాలకు భిన్నంగా ఓ భారీ యాక్షన్ కథని సిద్దం చేస్తున్నారుట. ఇప్పటికే స్టోరీ లాక్ అయిందిట. కానీ అవసరమైన మార్పులు ఉండటంతో వాటికి కథకి తుది మెరుగులు దిద్దుతున్నట్లు వినిపిస్తుంది. అలాగే ఈ సినిమాని రెండు భాగాలు రిలీజ్ చేయనున్నారుట. అతి త్వరలోనే షూటింగ్ మొదలు పెట్టి...తొలి భాగాన్ని వచ్చే ఏడాది మిడ్ లోనే రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారుట.



# కాపురం హైదరాబాద్ లోనే!

మరి ఇన్ని తెలుగు సినిమాలు చేస్తోన్న అమ్మడు కాపురం ముంబైలో ఉంటుందా? హైదరాబాద్ లో ఉంటుందా? చందమామ కాజల్ అగర్వాల్ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ఓవైపు సీనియర్ హీరోలతో జోడీ కడుతూనే మరోవైపు ఉమెన్ సెంట్రిక్ చిత్రాల్లోనూ అవకాశాలు అందుకుం టుంది. మరి ఇన్ని తెలుగు సినిమాలు చేస్తోన్న అమ్మడు కాపురం ముంబైలో ఉంటుందా? హైదరాబాద్‌లో ఉంటుందా? ఈమె షూటింగ్ లతో బిజీగా ఉంటే బిడ్డను ఎవరు చూసుకుంటున్నారు? అని అభిమానుల కు చాలా సందేహాలున్నాయి. తాజాగా వాటన్నింటిపై అమ్మడు క్లారిటీ ఇచ్చేసింది. ప్రస్తుతం కాజల్ 'సత్యభామ' అనే లేడీ ఓరియేంటెడ్ సినిమా ఒకటి చేస్తోంది. ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిలింసిటీలో జరుగుతోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'మేజర్' చూసిన వెంటనే శశికిరణ్ తో పనిచేయాలనిపించింది. సత్యభామకి ఆయన దర్శకుడు కాకపోయినా నిర్మాతగా చేస్తోన్న సినిమాలో నేను నటిస్తున్నాను. భగవంత్ కేసరి సమయంలో హైదరాబాద్ లో ఈ కథ విన్నా. ఈ సినిమాలో నటించాలని మకాం ముంబై నుంచి హైదరాబాద్ కి మార్చేసా. అప్పటి నుంచి కుటుంబంతో కలిసి ఇక్కడే ఉంటున్నా. బాబను చూసుకుంటూ షూటింగ్ కి వెళ్తున్నా. సత్యభామ కోసం మిక్సుడ్ మార్షల్ ఆర్ట్స్ కూడా నేర్చుకున్నా. ఈ సినిమాలో నటించడానికి విజయశాంతి గారు స్ఫూర్తి. యాక్షన్ సన్నివేశాల్లో ఆమె గుర్తొస్తారు. ఇంతకు ముందు సినిమాలు ఒక ఎత్తతే..ఇది మరో ఎత్తు. షూటింగ్ క్లైమాక్స్ వచ్చేసింది. మంచి సినిమా అవుతుంది' అన్నారు. మొత్తానికి కాజల్ సెకెండ్ ఇన్నింగ్స్ ని తెలివిగానే ప్లాన్ చేసినట్లు కనిపిస్తుంది. హిందీలో కెరీర్ ఆరంభంలో నటించింది. ఆ తర్వాత తెలుగు సినిమాల్లోనే స్థిరపడింది. ఇక్కడ దక్కిన గుర్తింపు హిందీలో దక్కలేదు. దీంతో పెళ్లి తర్వాత రిటైర్మెంట్ తీసుకుంటుందని అంతా భావించారు. కానీ ఆ గుర్తింపుతోనే తెలుగు లో మళ్లీ లేడీ సింగంలా దూసుకొచ్చింది. సీనియర్ నాయికల జాబితాలో హీరోయిన్ అవకాశాలు చేజిక్కించు కుంటుంది. మరో మూడు..నాలుగేళ్లు ఇక్కడే సినిమాలు చేసే అవకాశం ఉంది.

# నడ్డి విరిచేసిందిగా







ఒకే ఏడాది మూడు విజయాలతో షారుక్ కొత్త రికార్డును నమోదు చేసినట్లు అవుతుంది. షారుక్ ఖాన్ విజయాలతో ఫుల్ స్వింగ్ లో ఉన్నాడు. డంకీతోనూ విజయఢంకా మ్రోగించి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నాడు. ఇదే జరిగితే చరిత్ర సృష్టించినట్లే. ఒకే ఏడాది మూడు విజయాలతో షారుక్ కొత్త రికార్డును నమోదు చేసినట్లు అవుతుంది. అందుకోసం ఎంతో ఎగ్జైట్ మెంట్ తో డిసెంబర్ 21 కోసం ఎదురు చూస్తున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. రాజ్ కుమార్ హిరాణీ మార్క్ ఎంటర్ టైనర్ . ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు మంచి హైప్ తీసుకొచ్చాయి. పాటలు సహా టీజర్ ఆకట్టుకుం టున్నాయి. హర్డీ పాత్రలో షారుక్.. మను పాత్రలో తాప్సీ మధ్య ప్రేమను వైవిధ్యంగా..హాస్యభరితంగా తీర్చిదిద్దినట్లు తెలుస్తుంది. లుట్ పుట్ గయా పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. రెక్కలు విచ్చిన సీతా కోక చిలుక తాజాగా కుస్తీ గ్రౌండ్ మ్యాజిక్ ని డంకీలోనూ రిపీట్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. తాజాగా షారుక్..తాప్సీ కుస్తీ పోటీలు పడుతున్న కొన్ని ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అందులో తాప్సీ..షారుక్ నడ్డి విడిరిచినట్లే కనిపిస్తుంది. షారుక్ తో తపలడుతూ ఏకంగా భాయ్ ని వీపు మీదకి ఎత్తి అమాంతం కిందకు విసిరేసింది. హర్డీ నడుం నేలకి బలంగా తాకింది. మరో పిక్ లో షారుక్ ని గాల్లోకి విసిరి మరీ కింద పడేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# హనుమాన్ లెక్కలు క్లిక్కయితే డేంజరే

కాబట్టి తప్పకుండా మా సినిమానే సక్సెస్ అవుతుంది అనేంతల మేకర్స్ నమ్ముతూ ఈ పోటీలో రిస్కు చేయడానికి సిద్ధమవుతున్నారు. 2024 సంక్రాంతికి రాబోతున్న సినిమాల మధ్య పోటీ ఎలా ఉంటుందా అని ప్రతి ఒక్కరు కూడా ఎంతో ఆతృతగా ఎదురు చూస్తూ ఉన్నారు. ఎందుకంటే గతంలో ఎప్పుడు లేనంత డిఫరెంట్ సినిమాలు ఈ పొంగల్ బరిలో నిలవబోతున్నాయి. వేటికవే విభిన్నమైన తరహాలో కంటెంట్ పై చాలా నమ్మకంతో ఉన్నాయి. కాబట్టి తప్పకుండా మా సినిమానే సక్సెస్ అవుతుంది అనేంతల మేకర్స్ నమ్ముతూ ఈ పోటీలో రిస్కు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఇక ఇందులో కాస్త క్యాలిక్యులేషన్స్ తో వస్తున్న సినిమాలలో ప్రశాంత్ వర్మ తేజ సజ్జా.. హనుమాన్ కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. గుంటూరు కారం మాస్ మసాలా యాక్షన్ డోస్ తో రాబోతోంది. దానికి తోడు త్రివిక్రమ్ మహేష్ కాంబినేషన్ పై ఉన్న అంచనాలతో ఆ సినిమాకు క్రేజ్ ఏర్పడుతోంది. ఒక్కలు విచ్చిన సీతా కోక చిలుక అలాగే నా సామి రంగా అనే సినిమాను కూడా నాగార్జున సంక్రాంతి సెంటిమెంట్ గా మాస్ ఫ్యామిలీ ఎలిమెంట్స్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాడు. ఇక ఫ్యామిలీ స్టార్ వస్తుందో రాదో ఇంకా క్లారిటీ లేదు. కానీ పండక్కు ఇది వస్తే ఇది కూడా ఫ్యామిలీ ఆడియన్స్ ను దాని వైపుకు తిప్పుకునే అవకాశం ఉంది. ఇక ఈగల్ సినిమా యాక్షన్ డ్రామాగా రాబోతోంది. కంటెంట్ క్లిక్ అయ్యే దాన్నిబట్టి ఈగల్ డామినేషన్ ఉంటుంది. ఇక హనుమాన్ మాత్రం పక్కా క్యాలిక్యులేషన్స్ తో సంక్రాంతిని టార్గెట్ చేసి రూపొందించినట్లుగా అనిపిస్తుంది. ఇటీవల దర్శకుడు ఇచ్చిన క్లారిటీ బట్టి ఈ సినిమా చిన్న పిల్లల నుంచి ఎక్కువ ఏజ్ ఉన్న ఓల్డేజ్ వాళ్ళ వరకు అందరినీ ఆకట్టుకునే విధంగా ఉంటుంది అని చెప్పాడు. హనుమాన్ క్యారెక్టర్ లో సూపర్ హీరో తరహాలో తేజ సజ్జ నటించాడు అంటూ సినిమాలో పిల్లలను ఆకట్టుకునే అంశాలకు మాత్రమే కాకుండా అలాగే డివోషనల్ గా దైవత్వాన్ని నమ్మే పెద్దవాళ్లకు కూడా ఈ సినిమా బాగా నచ్చుతుంది అని చెప్పాడు.





సామ్ తాజాగా రాయల్ బ్లూ గౌన్ లో రాణిని తలపించింది. రాయల్ బ్లూ గౌన్ హెవీ వెయిట్ పాలిమర్ తో రూపొందించినది . అందానికి అందం ప్రతిభతో దశాబ్ధం పైగా సౌత్ ని ఏలింది అందాల కథానాయిక సమంత రూత్ ప్రభు. ఈ పదేళ్ల కెరీర్ లో అగ్ర కథానాయిక హోదాను అందుకుని ఇప్పుడు ఉత్తరాది పరిశ్రమలోను నటించేందుకు ప్రణాళికల్లో ఉంది. ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ లో నటించాక సమంత పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగింది. రాజీ అనే ఎల్.టి.టి.ఇ తీవ్రవాదిగా సమంత అద్భుతంగా నటించింది. ఇటీవలే దేవరకొండ సరసన ఖుషీ చిత్రంలో నటించిన సామ్ తదుపరి ప్రాజెక్ట్ గురించి అంతగా అప్ డేట్ లేదు. ప్రస్తుతం మయోసైటిస్ చికిత్స కోసం సమంత కొంత కాలం విశ్రాంతి తీసుకోవాల్సి ఉందని కథనాలొచ్చాయి. అయితే సామ్ ఇతర ప్రాజెక్టులకు మయోసైటిస్ అడ్డంకి కాలేదు. జిమ్ లో నిరంతరం శ్రమిస్తూ ఆరోగ్య నియమాలతో ఈ వ్యాధిని అదుపులో ఉంచింది. మరోవైపు వరుస ఫోటోషూట్లతో

# రాయల్ బ్లూ క్వీన్ సమంత

అభిమానులను నిరాశపరచడం లేదు. ఎవ్వర్ లేటెస్ట్ ఫోటోషూట్లతో సామ్ విరుచుకుపడుతోంది. సామ్ తాజాగా రాయల్ బ్లూ గౌన్ లో రాణిని తలపించింది. రాయల్ బ్లూ గౌన్ హెవీ వెయిట్ పాలిమర్ తో రూపొందించినది . ఈ డిజైనర్ డ్రెస్ లో సామ్ ఎంతో హుందాగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. తాజాగా డిజైనర్ అమిత్ అగర్వాల్ ఇన్ స్టాలో ఈ ఫోటోషూట్ ని షేర్ చేసి ఇలా వ్యాఖ్యానించారు. 'సమంతా మా రాయల్ బ్లూ గౌనులో ఎంతో అందంగా ఉంది. చేతితో నేసిన పాలిమర్ టెక్స్‌టైల్ .. క్లిష్టమైన ట్యూబులర్ ప్లీటింగ్‌ను కలిగి ఉన్న డిజైనర్ డ్రెస్ ఇది. ఈ దుస్తుల్లో అంతా కలలా కనిపిస్తోంది.." అని వ్యాఖ్యను జోడించారు. లక్ష్మి లెహెర్ దీనికి స్టైలింగ్ చేసారు. సలార్.. ఎంత షాక్ ఇచ్చావ్ నీల్ బ్రో.. సమంతపై చై పొగడ్త: సమంత రూత్ ప్రభు నటించిన 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్‌ని తాను చూశానని ఈ సీజన్ ను ఇష్టపడ్డానని నాగ చైతన్య వెల్లడించాడు. ఇటీవలి కాలంలో తనను విశేషంగా ఆకట్టుకున్న ఒక వెబ్ సిరీస్ పేరు చెప్పమని ప్రశ్నించగా చైతూ ఈ విషయాన్ని వెల్లడించాడు. నాగచైతన్య 'ధూత' సిరీస్‌తో లో అరంగేట్రం చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. 'ది ఫ్యామిలీ మ్యాన్'ని విడుదల చేసిన అదే ప్లాట్‌ఫారమ్‌లో ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానుంది. తాజా ఇంటర్వ్యూలో నాగ చైతన్యను "మీ మనసును కదిలించిన భారతీయ వెబ్ సిరీస్ ఏది?" అని అడిగారు. ది ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ అని బదులిచ్చారు. రాజ్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్ 2019లో విడుదలైంది.

# ఎంత షాక్ ఇచ్చావ్ నీల్ బ్రో..



అయితే రీసెంట్ గా దర్శకుడు ప్రశాంత్ ఇచ్చిన ఇంటర్వ్యూలో అయితే సలార్ కు కథకు ఏమాత్రం సంబంధం లేదు అని కుండబద్దలు కొట్టేశారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈసారి సలార్ సినిమాతో ఎలాగైనా మంచి సక్సెస్ అందుకోవాలి అని అతని ఫాన్స్ అయితే ఎంతో బలంగా కోరుకుంటున్నారు. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటివరకు ఫెయిల్యూర్ అనేది చూడలేదు. అంతేకాకుండా కేజీఎఫ్ సినిమా బాక్సాఫీస్ వద్ద వేలకోట్ల రికార్డులతో సెన్సేషన్ క్రియేట్ చేసింది. కాబట్టి అతని మీద నమ్మకంతో ఉన్న ఫ్యాన్స్ కు ఈ సినిమా ఎన్నో ఆశలు కలిగిస్తుంది. అయితే దర్శకుడు ప్రశాంత్ ఈ సినిమా కథపై కూడా ఇటీవల ఒక క్లారిటీ ఇచ్చాడు ఈ సినిమాలో ఇద్దరి స్నేహితుల మధ్య ఉండే విరోధం హైలెట్ అవుతుందని, అంటే ప్రభాస్ తో పాటు మరో క్యారెక్టర్ పృధ్విరాజ్ సుకుమార్ మధ్యలోనే అసలైన యాక్షన్ ఎపిసోడ్స్ ఉంటాయి అని తెలుస్తోంది. ఇక ప్రభాస్ రెండు పాత్రలలో చేస్తున్నారా లేదా అనే విషయంపై కొంతమంది సస్పెన్స్ అయితే క్రియేట్ చేశారు. ముందుగా వచ్చిన టాక్ ప్రకారం అయితే ఈ సినిమాలో ప్రభాస్ ఫాదర్ పాత్రలో కూడా కనిపించబోతున్నారని తెలుస్తోంది. ఇక మరొక షాక్ ఇచ్చే విషయం ఏమిటి అంట ఈ సినిమాలో దర్శకుడు ప్రశాంత్ నీల్ మల్టివర్స్ తరహాలో యశ్ ను చూపించబోతున్నారు అని టాక్ వినిపించింది. అంతే కాకుండా అప్పుడప్పుడు కొన్ని లీక్స్ కూడా వచ్చాయి. అయితే రీసెంట్ గా దర్శకుడు ప్రశాంత్ ఇచ్చిన ఇంటర్వ్యూలో అయితే సలార్ కు కథకు ఏమాత్రం సంబంధం లేదు అని కుండబద్దలు కొట్టేశారు. ఏ మాత్రం సంబంధం ఉండదు అని ఈ రెండు కూడా డిఫరెంట్ కథలు అని తేల్చి చెప్పేయడంతో ఫాన్స్ అయితే ఒక్కసారిగా షాక్ అయ్యారు. మొనటి వరకు కూడా ఫ్యాన్స్ అయితే ఇది డైరెక్టర్ ప్రశాంత్ యూనివర్స్ లా ఉండబోతుంది అని ఎన్నో అంశాలు పెంచుకున్నారు. హనుమాన్ లెక్కలు క్లిక్కయితే డేంజరే ఒకవైపు యశ్ మరొకవైపు ప్రభాస్ ఇద్దరూ ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే ఎలా ఉంటుందో చూడాలని అనుకున్నారు. కానీ వాళ్ళ ఆశలపై దర్శకుడు ప్రశాంత్ నీల్ నీళ్ళు పోసినట్లు అయ్యింది. నీల్ బ్రో ఈ రేంజ్ లో షాక్ ఇస్తాడు అనుకోలేదు అని సోషల్ మీడియాలో మీమ్స్ కూడా క్రియేట్ చేస్తున్నారు. మరి ఈ తరహా క్లారిటీ రావడం వలన సలార్ సినిమా కలెక్షన్స్ పై ఏమైనా ఇంపాక్ట్ పడుతుందో లేదో చూడాలి. ఏదేమైనా కూడా సలార్ సినిమా మాత్రం ప్రభాస్ తప్పనిసరిగా సక్సెస్ కొట్టాల్సిన అవసరం ఉంది. మరి ఈ సినిమా ఎలాంటి ఫలితం అందుకుంటుందో చూడాలి.

# మాస్ కొట్లాటలో దేవరకొండ



ఇక నిర్మాత దిల్ రాజు చేసేదేమీ లేక సినిమాను మార్చి నెలలో విడుదల చేయాలని అనుకుంటున్నారని కూడా ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. దిల్ రాజు నిర్మాతగా విజయ్ దేవరకొండ పరుశురామ్ కాంబినేషన్లో రాబోతున్న సినిమా ఫ్యామిలీ స్టార్. గీతగోవిందం సక్సెస్ తరువాత హీరో డైరెక్టర్ కాంబినేషన్ పై అంచనాలు ఏ స్థాయిలో పెరిగిపోయాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఫ్యామిలీ స్టార్ సినిమా ఇప్పటికే ఫస్ట్ గ్లింప్స్ తో కూడా పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేసుకుంది. దానికి తోడు సంక్రాంతి రిలీజ్ అని చెప్పారు. దీంతో సినిమా ఆ పండగ టైంలో ఫ్యామిలీ ఆడియన్స్ తో ఎక్కువ శాతం ఆకట్టుకునే అవకాశం అయితే ఉంటుంది. కానీ లేటెస్ట్ టాక్ ప్రకారం ఈ సినిమా వాయిదా పడే అవకాశం ఉన్నట్లు కూడా కథనాలు వచ్చాయి. సినిమా పనుల్లో కొంత ఆలస్యం జరుగుతూ ఉండడంతో సంక్రాంతికి ఫైనల్ అవుట్ పుట్ వచ్చే అవకాశం లేదు అనే విధంగా కొన్ని గాసిప్స్ అయితే వచ్చాయి. ఎంత షాక్ ఇచ్చావ్ నీల్ బ్రో.. ఇక నిర్మాత దిల్ రాజు చేసేదేమీ లేక సినిమాను మార్చి నెలలో విడుదల చేయాలని అనుకుంటున్నారని కూడా ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. మార్చి 8 అయితే బాగుంటుంది అని ఆలోచిస్తునట్లు తెలుస్తోంది. అయితే అదే సమయానికి విశ్వక్సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా రానున్నట్లు నిర్మాత ఇటీవల క్లారిటీ ఇచ్చేశాడు. ఈ సినిమాపై కూడా అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. అయితే రీసెంట్ గా రామ్ పోతినేని డబుల్ ఇస్మార్ట్ కూడా అదే డేట్ కు ఫిక్స్ చేసుకోవడం విశేషం. విశ్వక్సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి రాస్టిక్ గా మాస్ అంశాలు ఉన్న కంటెంట్ తో తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇందులో విశ్వక్ క్యారెక్టర్ కూడా చాలా పవర్ఫుల్ గా ఉండబోతున్నట్లు పోస్టర్స్ ద్వారానే క్లారిటీ వచ్చేసింది. హనుమాన్ లెక్కలు క్లిక్కయితే డేంజరే పూరి జగన్నాథ రామ్ పోతినేని డబుల్ ఇస్మార్ట్ కూడా పూర్తిస్థాయిలో మాస్ సినిమాగా రానుంది. ఇక ఈసారి సంజయ్ దత్ ను కూడా రంగంలోకి దింపారు కాబట్టి యాక్షన్ డోస్ గట్టిగానే ఉండబోతున్నట్లు అర్థమవుతుంది. ఇక ఈ రెండు మాస్ సినిమాల మధ్యలో వస్తే ఫ్యామిలీ స్టార్ ఫ్యామిలీ కంటెంట్ తో ఎంతవరకు క్లిక్ అవుతుంది అనేది మరో అతిపెద్ద డౌట్. దిల్ రాజు ఒక్క ప్రణాళికతో తన సినిమాలను విడుదల చేస్తూ ఉంటాడు కాబట్టి ఈ రెండు సినిమాల మధ్యలో ఆయన రిస్కు తీసుకుంటాడా లేదా అనేది చూడాలి. ఏదేమైనా ఈ సినిమాతో విజయ్ దేవరకొండకు తప్పనిసరిగా సక్సెస్ రావాలి.. కాబట్టి రిలీజ్ విషయంలో కూడా సేఫ్ గా పోటీ పడాల్సిన అవసరం ఉంది. చూడాలి మరి ఈ పోటీ ఎంతవరకు నిజమవుతుందో.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.No.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.